## ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట..



2లో.. తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 5, అక్టోబర్ 2024 | 16 పేజీలు


# రోహిణి హాస్పిటల్‌పై స్పందించని డియంఅండ్‌హెచ్‌వో



TELANGANA CLINICAL ESTABLISHMENT (REGISTRATION & REGULATION)
(Central Act No.23 of 2010)
DISTRICT REGISTERING AUTHORITY - HANUMAKONDA

Application Form for Renewal Registration of Clinical Establishment
I. ESTABLISHMENT DETAILS

1. Name of the establishment: ROHINI MEDICARE PVT LTD

2. Address: 2-5-742
Village/Town: HANAMKONDA Block: SUBEDARI
District: Hanamkonda State: Telangana Pin code 506001
Tel No (with STD code): ________ Mobile: 7337444108 Fax

3. Month and Year of starting: Nov 1991

(From 4 to 11 mark all whichever are applicable)

4. Location: Urban
Rural Urban Metro Notified / inaccessible areas (including Hilly / tribal areas)

5. Ownership of Services
Government / Public Sector Central government State government Local government (Municipality, Zilla parishad, etc) Public Sector Undertaking Other ministries and Departments (Railways, Police, etc.) Employee State Insurance Corporation Autonomous organization under Government Non-Government / Private Sector Individual Proprietorship Partnership Registered companies (registered under central/provincial/state Act) Society/trust (Registered under central/provincial/state Act)

### యాజమాన్యం తప్పుడు పత్రాలతో రెన్యువల్ చేసిన తీరును పరిశీలించాలి

### రోహిణి ఆసుపత్రిపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలి

ఉదయం నుంచి హాస్పిటల్‌లో ఎంక్వయిరీ నడుస్తుందని తెలిపి చివరకు ఫోన్ ఎత్తకుండా కాలాన్ని వృధా చేశారు. కాని రోహిణి హాస్పటల్ యాజమాన్యం, సిబ్బంది తప్పుడు ధ్రువపత్రాలతో రెన్యువల్ చేసుకున్నతీరు సాక్షాధారాలతో ధ్రువీకరించినప్పటికి డియంఅండ్‌హెచ్‌వో తీరు సరైంది కాదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న డియంఅండ్‌హెచ్‌వో రోహిణి ఆసుపత్రికి రెన్యువల్ చేసినప్పటికి ప్రస్తుతం ఉన్న డియంఅండ్‌హెచ్‌వో ఎంక్వైరీ రిపోర్టును ఉన్నత అధికారులకు తెలియజేయాల్సి ఉంది.

2 లో..



**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త:** హనుమకొండలోని రోహిణి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ రెన్యువల్ అనుమతికి సంబంధించిన సాక్షాదారాలతో "వార్త"దినపత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ విషయంపై హనమకొండ జిల్లా డియంఅండ్‌హెచ్‌వో లలితా దేవి పట్టణంలో సంచరించడం పలు అనుమానాలకు రేకెత్తిస్తున్నాయి. శుక్రవారం దినపప్రతికలో ప్రచురితమైన "రోహిణి హాస్పిటల్ పర్మిషన్ బూటకమే" విషయంపై వార్త దినపత్రిక ప్రతినిధి వివరణ కోరగా డియంఅండ్‌హెచ్‌వో దాటవేసిన ధోరణి కనిపించింది.



జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్

## ఎల్‌ఆర్‌ఎస్ ధరఖాస్తులను విచారణ చేయాలి

ములుగు జిల్లా ప్రభాతవార్త: ఎల్‌ఆర్‌ఎస్ 2020లో ఇంటి స్థలాలు క్రమబద్దీకరణకు దరఖాస్తు చేసిన ధరఖాస్తుల ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని జిల్లా కలెక్టట్ దివాకర టి.ఎస్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు విచారణ ప్రక్రియ నిర్వహణకు నియమించిన రెవెన్యూ గ్రామ పంచాయతీ, ఇరిగేషన్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4980 మంది ఇంటి స్థలాలు క్రమబద్దీకరణకు దరఖాస్తులు చేయగా 367 దరఖాస్తులు విచారణ పూర్తయిందని, పెండింగ్‌లో ఉన్న 4613 దరఖాస్తులు విచారణ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు.

2లో..

## చేప పిల్లల పంపిణీని లాంఛనంగా ప్రారంభించిన సీతక్క



2 లో..

ములుగు జిల్లా ప్రభాతవార్త : మత్స్యకారుల జీవనోపాధికి అండగా నిలుస్తున్న రాయితీ చేప పిల్లల పంపిణీ ములుగు జిల్లాలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరాశాఖ, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ములుగు మండలం జాకారం గ్రామంలోని ఊర చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకరళ్ టి.ఎస్, మత్స్యకార సహకార సంఘాల సంస్థ చైర్మన్ మెట్టు సాయికుమార్‌లతో కలిసి చేప పిల్లలను చెరువులో వదిలారు.

మత్స్యకారుల అభివృద్ధికి మెరుగైన ప్రణాళికలు

ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుల కుటుంబాలకు అండగా నిలుస్తాం

మత్స్యకారులని కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

# ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట..

## తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క

## గణపసముద్రం సరస్సును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

### చేప పిల్లలను వదిలిని మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ రాహుల్ శర్మ




**గణపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, సీతక్క అన్నారు. శుక్రవారం గణపురం మండలంలోని గణప సముద్రం రిజర్వాయర్‌లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లలు వేసే కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, తెలంగాణ ఫిషరీస్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్‌తో కలిసి మంత్రి సీతక్క చేప పిల్లలను వదిలారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి నూరుశాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం అవడంతో పాటు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కూడా ప్రగతిపథంలో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, గణపసముద్రం ఛైర్మన్ మల్లెవేని రాజు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్, సొసైటీ ప్రధాన కార్యదర్శి కొంతం గణపతి, ఉపాధ్యక్షులు గుండ్ల రాజు. సొసైటీ డైరెక్టర్స్ మల్లవేణి ఉప్పలయ్య, గుళ్ల రాజ్‌కుమార్, పల్లవేణి కృష్ణం రాజ్, వివిధ గ్రామాల ముదిరాజ్ కులస్థులు, మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీని లాంఛనంగా ప్రారంభించిన మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి



18,700 చేప పిల్లలు 80-100 ఎంఎం సైజు గల కెట్ల, రవ్వ, మెరిగే అను మూడు రకాల చేప పిల్లలను వదిలి గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందా లేదా అనే సందిగ్ధతకు తెరదించారు. జిల్లాలో చేపల పెంపకానికి ప్రత్యేక కార్యచరణ చేపడుతున్నామని, మంత్రి సీతక్క తెలియజేశారు. ములుగు జిల్లాలో సమృద్ధిగా చెరువులు, కుంటలు, సరస్సులు పెద్దగా ఉన్నాయిని చేపల పెంపకానికి జిల్లాలో అనువైన నీటి వనరులు ఉన్నాయన్నారు. మత్స్యకారులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని మంత్రి సీతక్క అన్నారు. మత్స్యకారులను ఆదుకోవడంలో గత ప్రభుత్వం వైఫల్యమైందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కార్యచరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ ముందుకు పోతున్నారని అన్నారు. ముదిరాజ్ కులస్థులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో అధిక మొత్తంలో చేపల పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను చేపడుతుందని అన్నారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో గిరిజనులు చెరువులలో, కుంటలలో చేపలు పెంచడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ఇప్పటికే చేప పిల్లలను పంపిణీ చేసిందని అని అన్నారు. ఎదుగుతున్న నాయకులను ఏ తరహాలో చూస్తారో అదే తరహాలో చేపలను పెంపకం చేయాలని పెరిగిన చేపలను అమ్ముకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. వచ్చే సంవత్సరం జూలై, ఆగస్టు మాసంలో చేప పిల్లల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని మంత్రి హామీ ఇచ్చారు. మత్స్యకారుల కోసం మండల,జిల్లా కేంద్రాల్లో భవన నిర్మాణాల కోసం ప్రణాళిక సిద్ధం చేశామని, చేపల వేట కోసం వెళ్లిన మత్స్యకారులను ఆదుకోవడంలో విఫలమైందని, ముదిరాజులు రాజకీయంగా ఎదగడానికి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను కేటాయించి సభలకు పంపించిందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు తహశీల్దార్ విజయభాస్కర్, ఎంపిడివో రామకృష్ణ, మత్స్యశాఖ అధికారి అవినాష్, మత్స్యకార కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### మొదటి విడతగా 75 లక్షల చేప పిల్లల పంపిణీకి సర్వం సిద్ధం

### అవినాష్,జిల్లా మత్స్యశాఖ అధికారి, ములుగు జిల్లా



మత్స్యకారుల అభివృద్ధికి అండగా నిలువాలనే ఉద్దేశంతో గతంలో మాదిరిగానే 100 శాతం రాయితీపై చేప పిల్లలను జలాశయాలలో వదలాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1 కోటి 57 లక్షల చేప పిల్లల సీడ్స్ అందజేసే ప్రక్రియలో ముందుగా 50 శాతం అంటే సుమారు 75 లక్షల చేప పిల్లల పంపిణీ అక్టోబర్ 7వ తేదీ నుంచి ప్రారంభిస్తాం. జాకారం ఊర చెరువులో ఇంకా సుమారు 25 వేల చేప పిల్లలను వదలాలి. మొదటి విడత పూర్తయిన వెంటనే మిగిలిన 50 శాతం చేప పిల్లలన్ని కూడా నిర్ణీత సమయంలో పంపిణీ చేస్తాం. ములుగు జిల్లాలో మత్స్యకార సహకార సంఘాలు 50, సహకార సంఘాల్లోని సభ్యులు 4426 మంది, రిజర్వాయర్లు, చెరువులు 493, జిల్లాలో పంపిణీ చేసే చేప పిల్లల సంఖ్య 1 కోటి 57 లోల 18 వేల 926, పంపిణీ చేసే చేప పిల్లల విలువ 1 కోటి 73 లక్షల 14 వేల 228 రూపాయలని చెప్పారు.

# సింగరేణిలో దళారుల దందా...?

## వాహనాల టెండర్లు వచ్చిన వారి నుండి భారీగా వసూళ్లు...?

## ఓ అధికారి పేరుతో వసూళ్లు చేసినట్లు ఆరోపణలు..?

**భూపాలపల్లి, అక్టోబర్04, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియా సింగరేణిలో దళారుల దందా కొనసాగుతున్నది. వాహనాల టెండ్లు వచ్చిన వారి నుండి బలవంతంగా పెద్ద ఎత్తున ఇద్దరు దళారులు వసూళ్లు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఓ అధికారికి అట్టి మొత్తంను ఇవ్వాలని చెబుతూ ఆ ఇద్దరు దళారులు వాహనాల టెండరు వచ్చిన వారి నుండి వసూళ్ల పర్వం సాగించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. వాస్తవానికి ఈ వాహన టెండర్‌లో పాల్గొన్న వారంతా భూనిర్వాసితులు కావటం గమనార్హం. ఓ వైపు సింగరేణి విస్తరణ కింద తమ భూములు కోల్పోయిన నిర్వాసితులకు వాహనాలను సమకూర్చటం కోసం సింగరేణి సంస్థ ఇటీవల టెండర్‌లను పిలవటం జరిగింది. భూపాలపల్లి ఏరియాలో బోలేరో, స్కార్పిలు, వ్యాన్‌లు, అంబులెన్స్ వంటి పలురకాల వాహనాలను అద్దె ప్రాతిపదికన సింగరేణి సంస్థ ఓపెన్ టెండర్‌లను పిలవటం జరిగింది. మొత్తం 25 వాహనాలను టెండర్‌లను పిలవగా అందులో 24 వాహనాలకు డ్రా తీయగా మరో వాహనంకు టెండర్‌ను నిలుపుదల చేశారు. టెండర్‌లను దాఖలు చేసుకునేందుకు భూనిర్వాసితులకు మాత్రమే అవకాశం కల్పించగా పలువురు నిర్వాసితులు టెండర్‌లను వేయటం జరిగింది. కాగా టెండర్ డ్రా తీసిన అనంతరం రంగంలోకి దిగిన ఇద్దరు దళారులు వారికి ఎలోసిలను అప్పగించాలంటే ఒక్కో వాహనం వచ్చిన నిర్వాసితులు రూ. 30 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేయగా తప్పనిసరి పరిస్థితుల్లో బయపడి అట్టి మొత్తంను దళారులకు అప్పగించినట్లు తెలుస్తోంది. రూ. 30 వేలు ఇస్తేనే మీకు ఎలోసిలు వస్తాయని లేకుంటే రద్దు అవుతాయని బెదిరింపులకు గురిచేయటంతో దిక్కుతోచని నిర్వాసితులు అట్టి మొత్తంను దళారులకు అప్పగించినట్లు సమాచారం. కాగా దళారులు భూపాలపల్లి ఏరియాకు చెందిన ఓ అధికారికి అట్టి మొత్తాన్ని అప్పగిస్తామని చెప్పి వసూలు చేయగా ఈ వ్యవహారం బయటకు పొక్కటంతో అసలు గుట్టు బయటపడింది. ఈ విషయంలో కార్మిక సంఘాలకు చెందిన నాయకులకు తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. బహటంగా డబ్బులను వసూలు చేయటం బయటకు ఈ విషయం పొక్కటంతో ఆ ఇద్దరు దళారులు ఇరకాటంలో పడినట్లు సమాచారం. సింగరేణిలో దళారుల దందా విషయంలో రేపటి సంచికలో మరిన్ని విషయాలను బయటపెట్టేందుకు సిద్ధంగా ఉంది.

# రోహిణి హాస్పిటల్‌పై స్పందించని డియంఅండ్‌హెచ్‌వో

మొదటిపేజీ తరువాయి

కాని అదేమి పట్టనట్లుగా శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాల్లో మీటింగ్‌లతో కాలాయాపన చేశారు. 2024 సంవత్సరంలో ఆసుపత్రి రెన్యువల్ చేయాల్సి ఉండగా 2018లో ఇచ్చిన ఫేర్ ఎన్వోసీ చూపెట్టి రెన్యువల్ చేసుకున్నారు.అదే విధంగా డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ ఆసుపత్రికి మూడు మల్టిపుల్ బంగ్లాలు ఉండగా కేవలం ఒక బంగ్లా ఉందని చూపెట్టి మాములు దండుకున్నట్లు సమాచారం.అట్టి సర్టిఫికెట్‌ను పక్కన పెట్టి పాత సర్టిఫికెట్‌తో రెన్యువల్ చేసుకోవడం కొస మెరుపు. ఇప్పటికైనా రోహిణి ఆసుపత్రి రెన్యువల్ తీరును జిల్లా కలెక్టర్ చొరవ చూపి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు.

# ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులను విచారణ చేయాలి

మొదటిపేజీ తరువాయి

దరఖాస్తులలో ఎవరైనా డాక్యుమెంట్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయనట్లయితే ప్రభుత్వం తిరిగి మరళా మొబైల్, మీ సేవా కేంద్రాల ద్వారా రిజిస్టర్ డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తులు విచారణ ప్రక్రియ నిర్వహణకు రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల ద్వారా 19 టీమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. టీములు తక్షణమే గ్రామాలలో, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు విచారణ చేపట్టాలని ఆదేశించారు. విచారణకు వచ్చిన అధికారులకు ప్రజలు డాక్యుమెంట్లు అందజేయాలని అట్టి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు సంబంధిత డాక్యుమెంట్లను అందుబాటులో ఉంచుకోవాలని, విచారణ ప్రక్రియ సజావుగా, సక్రమంగా, నిష్పక్షపాతంగా పూర్తి చేయుటకు సహకరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్‌రావ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్, ములుగు తహశీల్దారలన విజయభాస్కర్, ఇ.డి.యం దేవేందరక్, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి అలంకరణతో అమ్మవారి దర్శనం

## ఘనంగా కుంకుమ పూజలు

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:**

నగరంలో శ్రీసాయిగణేష్ నగర్ కాలనీలో స్టీరింగ్ కమిటీ పెద్దల ఆశీస్సులతో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కొనకల్ల సురేష్, కార్యదర్శి మెరుగు భాస్కర్, కోశాధికారి బోయిన శ్రీ వరుణ్, హలవత్ పిక్యా, అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు తృతీయ వార్షికోత్సవాలు-2024, బతుకమ్మ సంబరాలు రోడ్ నెంబర్ 13లో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రులను అమ్మవారి మండపమును కనీవిని ఎరుగని రీతిలో కలకత్తా కాళీమాత మండపమును మరపించేలా అద్భుతంగా తెలంగాణలోనే అత్యంత వైభవంగా నిర్మించారు. రెండవ రోజు అమ్మవారి శ్రీ గాయత్రి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అభివృద్ధి కమిటీ వారు కాలనీ మహిళలకు కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

కుంకుమ పూజకు వందలాది మంది మహిళలు పాల్గొని పూజ చేసి అమ్మవారి ఆశీర్వాదం పొంది కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దతండా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమా హాజరై అమ్మవారి మండపంలో కుంకుమపూజ చేశారు.ఇటువంటి కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా రమణయాదవ్ ముందుండి నడిపించారు. ఈ కార్యక్రమంలో వాసుగౌడ్, శివరావు, డా.అమర్‌సింగ్, భీమా నాయక్, వినోద్‌కుమార్, లచ్చునాయక్, డా.రాజు, వెంకన్న, సూర్యనారాయణగౌడ్, మురళీగౌడ్, సరిత, గుడ్డేటి రమేష్, రుద్ర బిక్షం, కాషాయ్య యాదవ్, అభివృద్ధికమిటీ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు ఇసి మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి పూల మొక్క పండ్ల మొక్కలు పంపిణీ

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:**

నగరంలో ఖమ్మం కార్పొరేషన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి డివిజన్‌లో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సారధినగర్ ప్రభుత్వ పాఠశాల దగ్గర నుండి ఇంటింటికి పలు పండ్లు, పూల మొక్కలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా 48వ డివిజన్‌లో డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు అనేక మంది మహిళామణులకు పలు మొక్కలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మొక్కను మన కుటుంబ సభ్యులవలే సంరక్షించాలని సూచించారు.

ఈ మొక్కలు భావితరాలకు ప్రాణవాయుగా ఉపయోగపడతాయని పచ్చదనం పరిశుభ్రతకు నాంది పలుకుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకట్, చేతి కృష్ణ, కిషన్ నాయక్, బాబా, అజీజ్, షమ్మి తదితరులు పాల్గొన్నారు.

# మహావృక్షం నెలకొరిగింది

**-గుండెపోటుతో నరేష్‌రెడ్డి మృతి**

**-ఆపద వస్తే నేనున్నానంటూ భరోసా ఇస్తాడు**

**-స్నేహాయూత్ వ్యవస్థాపకుడు**

**-నరేష్‌రెడ్డి మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు**

మరిపెడ,అక్టోబర్4,(ప్రభాతవార్త: ఆపద వస్తే నేనున్నానంటూ భరోసా ఇస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా కాకుండా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల తలలో నాలుకలా ఉంటూ అందరి మన్ననలు పొందిన సీనియర్ నాయకుడు నూకల నరేష్‌రెడ్డి మృతి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. ఏ పదవి లేకున్నా ప్రజల మధ్యన ఉంటూ ప్రజలే నా బలగం అంటూ నిరంతరం వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ వారికి అండగా ఉంటూ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచు కున్నాడు. ఏ సమయంలోనైనా ఫోన్ చేస్తే వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించే మహానాయకుడు నరేష్‌రెడ్డి అని పలువురు కొనియాడారు. నరేష్‌రెడ్డి మృతితో ఒక మహావృక్షం నెలకొరిగిందని పలువురు బాదాప్త హృదయాలతో కన్నీటిపర్యంతం అయ్యారు. వారి మృతిని ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు, కార్యకర్తలే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇంతటి మహానేత మృతిచెందడంతో జిల్లాలో విషాదచాయలు అలుముకున్నాయి. స్నేహ యూత్‌ను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచాడు. రాజకీయంలో రారాజుగా వెలుగొంది అందరితో కలిసిమెలిసి సొదర భావంతో చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కర్ని అప్యాయంగా పలకరిస్తూ అనేకమంది అభిమానులను సొంతం చేసుకున్నారు. తనను నమ్ముకొని ఉన్న కార్యకర్తలను ఎందరినో ఉన్నతస్థాయిలో ఉంచి వారి అభివృద్ధికి తొడ్పడ్డాడని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏ ఎన్నిక అయినా పార్టీ నిర్ణయించిన వ్యక్తి గెలుపు కోసం ఆహర్నిశలు కృషిచేసి అతన్ని గెలిపించుకోవడంలో ముందుండేవారని అభిమానులు అంటున్నారు. గత మూడు రోజుల క్రితం గుండెపోటుతో హైద్రాబాద్‌లోని స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. వారికి బార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. శనివారం వారి స్వగ్రామం పురుషోత్తవ వాయగూడెంలో అంత్యక్రియలు జరుగనున్నట్లు బంధువులు తెలిపారు.



## నేరాలు-దారుణాలు

## చుక్కల ఉదయ్‌చందర్ మృతి బాధాకరం

**-నివాళులు అర్పించిన ప్రజాప్రతినిధులు**

మహబూబాబాద్,అక్టోబర్4,(ప్రభాతవార్త:



టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్ అకాల మృతి బాధాకరం అని ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళినాయక్‌లు అన్నారు. శుక్రవారం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందని వారి మరణం పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్థశాస్త్ర విభాగంలో రమేష్‌కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 4 ప్రభాతవార్త :



కేయూ అర్థశాస్త్ర విభాగం పరిశోధకులు జాలిగం రమేష్‌కు యూనివర్శిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి డాక్టరేట్ ను ప్రకటించారు. డాక్టర్ రమేష్ తెలంగాణలోని పాక్షిక శుష్క మండలాల్లో నీటి పారుదల, యాంత్రీకరణ, వ్యవసాయ వృద్ధి అనే అంశంపై అర్థశాస్త్ర విశ్రాంత అధ్యాపకురాలు ఆచార్య ఎన్.విజయ పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేశారు. డాక్టర్ రమేష్ ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. డాక్టర్ రమేష్‌ను అర్థశాస్త్ర అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు కమాన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రిన్సిపాల్ తదితరులు అభినందించారు.

## ప్రభుత్వ పరిపాలన శాస్త్ర విభాగంలో కనకయ్యకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 4 ప్రభాతవార్త :



ప్రభుత్వ పరిపాలన శాస్త్ర విభాగ పరిశోధక విద్యార్థి జీడి కనకయ్యకు డాక్టరేట్‌ను కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ.ఎస్.నర్సింహాచారి ప్రకటించారు.ఉమెన్ పొలిటికల్ ఎగ్జిక్యూటీవ్స్ ఇన్ పంచాయతీరాజ్ -పర్సెప్షన్ అండ్ పర్ఫామెన్స్ ఇన్ వరంగల్ డిస్ట్రిక్ట్ - ఏ స్టడీ అనే అంశంపై డాక్టర్ టి.వి. సుజాతకుమారి పర్యవేక్షణలో పరిశోధనను పూర్తి చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలకేంద్రానికి చెందిన జీడి కనకయ్య ఉద్యోగ రిత్యా గోదావరి ఖనిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో సివిక్స్ అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. డాక్టర్ కనకయ్యను పలువురు అధ్యాపకులు స్కాలర్లు విద్యార్థులు అభినందించారు.

## మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 4 ప్రభాతవార్త :

కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్, మరొక పాలక మండలి సభ్యులు డాక్టర్ అనితరెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినిలు బతుకమ్మను ఆటపాటలతో ఘనంగా జరుపుకున్నారు.



## మైలారంలో టాటా డెఫంట్ ఆయిల్‌షాప్ ప్రారంభం

రాయపర్తి, అక్టోబరు 4 ప్రభాతవార్త :



రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారులో కె.వెంకటేశ్వర్లు నూతనంగా ఏర్పాటు చేసిన టాటా డిఫెంట్ ఆయిల్‌షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్‌పార్టీ మండలపార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్‌రెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ కొంగ శ్రావణ్‌కుమార్ హాజరై ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, మండల ముఖ్యనాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు విభాగంలో వీరస్వామికి డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 4 ప్రభాతవార్త :



కేయూ తెలుగు విభాగం పరిశోధకులు ఎం.వీరస్వామికి యూనివర్శిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ఎం.వీరస్వామి, డాక్టర్ ఎస్.వి.సత్యనారాయణ రచనలు పరిశీలన అనే అంశంపై తెలుగు విభాగం విశ్రాంత అధ్యాపకులు ఆచార్య బన్న ఐలయ్య పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేశారు. డాక్టర్ వీరస్వామికి అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఝాన్సీ రాజేందర్‌రెడ్డి త్వరగా కోలుకొని సేవలు అందిస్తారు

**- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

రాయపర్తి, అక్టోబరు 4 ప్రభాతవార్త :



ప్రమాద వశాత్తు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవలు అందిస్తారని నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ఝాన్సీ రెడ్డి ఆరోగ్యంపట్ల ప్రజలు ఎవ్వరూ అధైర్యపడవలసిన అవసరం లేదని, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతూ ఆరోగ్యంగా ఉన్నారు. మరికొద్దిరోజుల్లో యధావిధిగా ప్రజాక్షేత్రంలోకి వచ్చి అవిశ్రామిత సేవకురాలిగా వారి సేవా కార్యక్రమాలు కొనసాగించనున్నారని తెలిపారు.

## పురుగుమందు తాగిన పంచాయతీ కార్యదర్శి

కురవి,అక్టోబర్4,(ప్రభాతవార్త:



పంచాయతీ కార్యదర్శి పురుగుమందు త్రాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన శుక్రవారం మండలంలోని తట్టుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలు జిల్లా కలెక్టర్‌కు రాసిన సూసైడ్ నోట్ ద్వారా చేసిన ఆరోపణల ప్రకారం తట్టుపల్లి గ్రామానికి చెందిన బహుజన టివి ఇండిపెండెంట్ రిపోర్టర్ దొంతు యాదగిరి గత సంవత్సరం నుండి పనుల విషయంలో వేదింపులకు గురిచేస్తున్నాడని చేసిన ప్రతి పనిలో కావాలనే ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించింది. పై అధికారులు డిపివో, డిఎల్‌పివో, ఎంపిడివో, ఎంపివోలకు విన్నవించినా ఎవరు పట్టించుకోలేదని అందుకే ఆత్మహత్యాయత్నం చేసుకుంటున్నానని సూసైడ్‌నోట్‌లో ఆరోపించింది. కాగా ఆమెను చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## యువకుడు అదృశ్యంపై కేసు నమోదు

గార్ల, అక్టోబర్4 ప్రభాతవార్త:



మండలంలో ఓయువకుడు అదృశ్యమైన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్.జీనత్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పుల్లూరు గ్రామపంచాయితీ బొర్రసక్రు తండా గ్రామానికి చెందిన 21సంవత్సరాల వయస్సున్న బాణోత్ సాయి మిర్చి, ప్రత్తిపంటలకు పురుగుల మందులు తీసుకరావడానికి ఈనెల1వ తేదీన మధ్యాహ్నం మోటారుసైకిల్‌పై ఖమ్మం వెళ్ళి తిరిగి రాలేదని పెర్కొన్నారు. గ్రామంలో చుట్టుప్రక్కలలో, బంధువులకు సమాచారం అందించి వారి ఇండ్లల్లో వెతికినా ఆచూకి దొరకలేదని సాయి తల్లి బాణోత్ పద్మ వివరాలు పెర్కొని శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య : ఎస్సై రమేష్‌బాబు

నెల్లికుదురు, అక్టోబర్ 4, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్దానిక ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.శుక్రవారం ఎస్సై విలేకరులతో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....మండల కేంద్రానికి చెందిన బచ్చు సాకేత్ (27) గత ఆరు నెలలుగా సాఫ్టవేర్ ఉద్యోగం చేస్తున్నాడు.ఈ క్రమంలో ఒత్తిడికి తట్టుకొలేక మనస్దాపంనకు గురై క్షనికావేశంలో గురువారం రాత్రి ఇంట్లోనే చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు మృతుని తండ్రి శంకర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

# పొట్టి శ్రీరాములు అందరివాడు

**-తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి..**

**-ఆర్యవైశ్య మహాసభ డిమాండ్..**

**-తహాశీల్దార్‌కు వినతిని ఇచ్చిన ఆర్యవైశ్యులు**




*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని అమరణ నిరాహర దీక్ష చేసి ఆత్మబలిదానం గావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అంతటి మహవ్యక్తి ఏప్రాంతానికి రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదని, దేశం గర్వించదగ్గ నాయకుదని స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొని మహత్మాగాంధీ ప్రశంసలు అందుకున్న మహనేతని అటువంటి నాయకుడి పేరు తెలుగ విశ్వ విద్యాలయానికి ఉండడం గర్వకారణమని కానీ గత అసెంబ్లీ సమావేశాలలో కొన్ని పార్టీల కోరిక మేరకు తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా సూరవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని రమ్యూనిస్టు పార్టీల కోరిక అసెంబ్లీలో ప్రభుత్వం అన్ని పార్టీలు అంగీకరిస్తే పేరు మార్పు చేయగలమని ప్రకటించడానికి యావత్ ఆర్యవైశ్యులు ఖండిస్తున్నారని సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయమని అందులో ఎలంఆటి సందేహం లేదని, అలాంటి మహ నాయకుడు పేరు గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం భావ్యం కాదని ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం ఇంకేదైనా ప్రాజెక్టుకు గాని విద్యాలయాలకు గాని వారి పేరుపెట్టి సమీక్షిత రైతుల గౌరవించాలని అమరజీవి పొట్టి శ్రీపాములు త్యాగాన్ని భావితరాలకు తెలియజేసే విధంగా తెలుగ శ్వవిద్యాలయానికి వారి పేరును ఏదాతథంగా ఉంచాలని జయశంకర్ భూపాలపల్లి ఆర్యవైశ్య మహసభ తరపున భూపాలపల్లి తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆరన్యవైశ్య మహసభ రూరల్ అధ్యక్షులు శ్రీరామ్ రమేష్, అర్బన్ అధ్యక్షులు పాలవరపు శ్రీనివాస్, నాయకులు యాంసాని శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అనిల్ నర్సిన రమేష్, పడకంటి పురుషోత్తం, పల్లెల రవికుమార్, అక్కినపల్లి శ్రీనివాస్, విశ్వం తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది సమయపాలన పాటించాలి

**-డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కొమురయ్య**

**-తాడిచర్ల అసుపత్రి ఆకస్మీక తనిఖీ**

*మల్హార్‌రావు, అక్టోబర్ 4, ప్రభాతవార్త*




మండలకేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శుక్రవారం డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కొమురయ్య సందర్శించారు. ఈసందర్భంగా మండల వైద్యాధికారి, ఎంఎల్‌హెచ్‌పి, సూపర్‌వైజర్స్, ఆయా గ్రామల ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్‌లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా 18సంవత్సరాలు నిండిన ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిన బీసీజీ వ్యాక్సినేషన్ ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ప్రమోద్, చిరంజీవి, మధుబాబు, డాక్టర్ రాజు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో మహిళ ప్రొహిబిషనరీ ఎస్సై పూజలు

*గణపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్లలో శుక్రవారం గణపు రం పోలీస్‌స్టేష న్‌లో ప్రొహిబిషనరీ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న గైక్వాడ్ అమూల్య శుక్రవారం స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాధరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలను అందజేసి కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## నాట్యకిరణం అవార్డుకు అలకనంద ఎంపిక

**-ఇన్కమ్ టాక్స్ కమీషనర్ చేతుల మీదుగా అందుకున్న నాట్యకిరణం**

*మల్హార్‌రావు, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



స్వర మధురిమ కల్చరల్ అకాడమీ ఖమ్మం సినీ విభావరి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి నృత్య ప్రదర్శనలో మండలంలోని అన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన భరతనాట్య వర్ధమాన నృత్య కళాకారిణి కుమారి బానోత్ అలకనంద రాథోడ్ తన నృత్య ప్రదర్శనతో సీనీ గాయకులను, కవులను ఆకట్టుకుని నాట్య కిరణం అవార్డుకి ఎంపిక అవవ్వడం ఎంతో సంతోషకరమని గ్రామస్థులు, బంధుమిత్రులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం ఖమ్మం రామదాసు కళాక్షేత్రంలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇన్కమ్ టాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్ లాల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు తెలిపారు.

## బాల త్రిపుర సుందరి దేవి రూపంలో అమ్మవారు

*గణపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

దేవి శరన్నావరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు దుర్గామాత బాల త్రిపుర సుందరి దేవి రూపంలో దర్శనమిచ్చారు. దుర్గామాత ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారిని పట్టు వస్త్రాలతో పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించారు. పూజా కార్యక్రమాలలో భాగంగా సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్ అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.






కాటారం,కాళేశ్వరం, మల్హార్‌రావు, మహాముత్తారం

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**-భూపాలపల్లి డిఎస్పీ అవిర్నేని సంపత్ రావు**

**-గణపురం ఠాణాలో వార్షిక తనిఖీ**

*గణపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



సమస్యలపై వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని భూపాలపల్లి డిఎస్పీ అవిర్నేనని సంపత్ రావు అన్నారు. శుక్రవారం వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం గణపురం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..ప్రధానంగా సిబ్బంది పనితీరు. పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను,డయల్ 100పనితీరు, వర్టికల్స్ పనితీరు. కోర్టు ప్రాసిఎసింగ్‌పై సిబ్బందితో మాట్లాడారు. భవిష్యత్తులో మెరుగైన సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని, డయల్ 100కు వెంటనే స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని, పబ్లిక్‌తో మాట్లాడేటప్పుడు మంచి ప్రవర్తనతో ఉండాలని సిబ్బందికి సూచించారు. చిట్యాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ దగ్గు మల్లేష్, గణపురం ఎస్సై రేఖ అశోక్, మహిళ ప్రొహిబిషనరీ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని కలిసిన బిజేపి నేతలు

*గణపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



కేంద్ర హోంశాఖ సహయ మంత్రి బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌ని శుక్రవారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయంలో బిజేపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. బండి సంజయ్‌ని కలిసిన వారిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన బిజేపి రాష్ట్ర నాయకులు భూపాలపల్లి మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎరుకల గణపతి, బిజేవైఎం కళశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మండల మహేష్ తదితరులు ఉన్నారు.

## వరదలతో నష్టపోయిన ఫోటోగ్రాఫర్స్‌కు ఆర్థికసహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :*

మణుగూరు మండలంలో వరదలతో నష్టపోయిన ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు శుక్రవారం భూపాళపల్లి జిల్లా ఫోటోఅండ్‌వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసహాయం అందజేశారు. వరదలతో నష్టపోయిన నాలుగు కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ.5వేల చొప్పున మొత్తం రూ.20వేలు ఆర్థికసహాయంగా జయశంకర్ భూపాళపల్లి జిల్లా అధ్యక్షులు మహ్మద్‌రఫీ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్‌రెడ్డి, స్థానిక అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణమోహన్, సెక్రెటరీ పుసులూరి శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్, భూపాళపల్లి జిల్లా అన్నిమండలాల అధ్యక్షులు, మణుగూరు మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## -సహకార సంఘాలు ఏర్పాటులో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక భూమికి

*హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా చేపపిల్లల ఉత్పత్తిని గణనీయంగా పెంచాలనే ఉద్దేశంతో చేపిల్లలను ఉచితంగా పంపిణి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున కాజీపేట ఫాతిమానగర్ వడ్డేపల్లి పెద్ద చెరువులో జిల్లా మత్స్యకారుల శాఖ అధికారులతో కలిసి చేప పిల్లలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 2024-25 సంవత్సరము గాను 13,19 లక్షల చేపపిల్లలను 100 శాతం సబ్సిడీపై సరఫరా చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో 5 మత్స్యకార సహకార సంఘాల సొసైటీలు ఉన్నాయని, వడ్డేపల్లి పరిధిలోని 4 చెరువులలో 4.38 లక్షల చేప పిల్లలను పంపిణి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతియేట అక్టోబర్ మాసంలో చేపపిల్లలను పంపిణి చేయడం జరుగుతుందని గతంలో మహానగరంలో సుమారు 700ల చెరువులలో పంపిణి చేసే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 811 చెరువులలో పంపిణికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, హైదరాబాద్ లాంటి మహానగరంలో ఇప్పటికే ఆక్రమిత చెరువులు, కుంటలపై హైడ్రా ద్వారా చెరువుల పరిరక్షణ జరుగుతున్న విషయం గుర్తు చేశారు. రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్‌లో కూడా రెవిన్యూ శాఖ, నీటిపారుదల శాఖ అధికారులకు కచ్చితమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. చెరువులు అనగానే కాకతీయ నాటి ఆనవాళ్లకు ప్రతీక అని ప్రజలందరు సహకరిస్తా చెరువులు, కుంటలు తిరిగి పునర్వైభవం వస్తుందని కోరారు. చేప పిల్లల పెంపకానికి ఉత్సహవంతులకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. మత్స్యకార సొసైటి సభ్యులు కూడా చెరువుల పరిరక్షణలో తమవంతు బాధ్యత నిర్వర్తించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గజపాక రమేష్, సుధాకర్, పున్నం చందర్, మాజీ కార్పొరేటర్లు మంచ అశోక్, నాగరాజు, మత్స్యశాఖ సహకార సంఘాల నాయకులు నర్సింగ్, కోటేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగరిక, రమాకాంత్, లక్ష్మణ్, రమేష్, మహేందర్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ చైర్మన్ దారబోయిన ప్రణయ్‌దీప్, వైస్ చైర్మన్ సిరబోయిన సతీష్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కూర వెంకట్, 60వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మండల సమ్మయ్య, అడిషన్ కలెక్టర్ వెంకట్‌రామ్‌రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ ఆఫన ఫిషరీస్ శంకర్‌రాథోడ్, జిల్లా మత్స్యశాఖ సంక్షేమ అధికారి నాగమణి, జిల్లా మత్స్యశాఖ సంఘాల ప్రమోటర్స్ బుస్స మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్గ్ కార్ట్ బండ్లను ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు

*పర్వతగిరి, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



పర్వతగిరి మండల కేంద్రంలో కూరపాటి తులసమ్మ, చిరుకొండ నర్సయ్య, నేదునూరి విజయలక్ష్మి, పెండ్యాల నవీన్‌కు నేషనల్ ఎగ్గ్ కోఆర్డినేటర్ కమిటీ అధ్యక్షుడు పర్వతగిరి ముద్దుబిడ్డ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు సహకారంతో ఎగ్గ్ కార్టు బండ్లు ఇప్పించడం జరిగింది. దీనిని బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్‌లు విజయ సంపత్, బొట్ల కిష్టయ్య వీరితో పాటు మాజీ ఉపసర్పంచ్ ఆదొండ బిక్షపతి, వార్డు మెంబర్లు కంటెం ఏకాంతం, కొండ వెంకటేశ్వర్లు, నూనె ఏకంతం, చీదూరి తిరుపతి, రైతు సంఘం గ్రామ అధ్యక్షుడు జూలపల్లి దేవేందర్‌రావు, అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు డా.జిల్లా శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు బూర శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ హైదరాబాద్ డీలాక్స్ బస్సులలో మహిళా లక్కీ డిప్ విజేతలు వీరే

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హన్మకొండ డిపో పరిధిలో నడుస్తున్న హన్మకొండ నుండి హైదరాబాద్‌కు డిలాక్స్ బస్సులో మహిళా ప్రయాణికులకు హనుమకొండ బస్టాండ్ ప్రాంగణంలో శుక్రవారం రీజినల్ మేనేజర్ విజయభాను చేతుల మీదుగా లక్కీడ్రా ద్వారా విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ విజయభాను విలేకరులతో మాట్లాడుతూ మహిళా డిలాక్స్ బస్సులలో ప్రయాణము చేసి సురక్షితముగా వారి గమ్య స్థానాలకు చేరుకొని లక్కీడ్రా నందు బహుమతులను గెలుచుకోగలరని తెలిపారు. బహుమతులు అందుకున్న విజేతలు వి.రత్న హన్మకొండ నివాసి, పి.పద్మ పిల్లమర్రి నివాసి, బి. అనూష కుందారం నివాసి డిపో మేనేజర్ బి. ధరమ్‌సింగ్ మాట్లాడుతూ డిలాక్స్ బస్సుల్లో ప్రత్యేక గిఫ్ట్ బాక్స్‌లను ఏర్పాటు చేశామని, మహిళా ప్రయాణికులు బస్సు దిగేముందు తమ టికెట్ వెనుక పేరు, ఫోన్ నెంబర్ రాసి గిఫ్ట్ బాక్స్‌లో వేయాలని సూచించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి డ్రా నిర్వహించి గెలుపొందిన మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటి రీజినల్ మేనేజర్ భానుకిరణ్, అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) సరస్వతి, అసిసెనంట్ ఇంజనీర్ వీ.చంద్రశేఖర్, కే.వి.రెడ్డి, సిబ్బంది, బస్టాండ్‌లోని ప్రయాణికులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన దుర్గామాత శరన్నవరాత్రి వేడుకలు

*సంగెం, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



దసరా ఉత్సవాల్లో భాగంగా దుర్గాష్టమిని పురస్కరించుకొని సంగెం మండల కేంద్రంతో పాటు తీగరాజుపల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా దుర్గామాత శరన్నవరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా ప్రారంభించారు. గ్రామంలో నూతనంగా అమ్మవారిని స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణంలో దేవాలయ ఆకారంలో ఏర్పాటు చేసిన ఆసనంపై అత్యంత వైభవోపేతంగా మంగల వాయిద్యాలతో వేద బ్రహ్మణులతో దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. గ్రామస్తులంతా దుర్గామాతను చూసి మంత్రముగ్దులైనారు. ప్రతిష్టాపన చేసిన అనంతరం సంగమేశ్వర దేవాలయ ప్రధాన అర్చకులు నాగార్జున శర్మ, టి.సత్యనారాయణశర్మ దుర్గామాత పూజ అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ నెల 3న ప్రారంభమైన వేడుకలు శనివారం దసరా వరకు వైభవంగా అమ్మవారి యొక్క శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని ఈ తొమ్మిది రోజులు అమ్మవారు తొమ్మిది అవతారాలతో దర్శనం ఇస్తారని పూజారి టీ.సత్యనారాయణ శర్మ తెలిపారు. చివరిగా 13 ఆదివారం రోజున నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. ఈ తొమ్మిది రోజుల ఉత్సవాల్లో భాగంగా భక్తులు నియమ నిష్టలతో అత్యంత పవిత్రంగా పూజలు నిర్వహించాలని అమ్మవారు ఆలయ ప్రాంగణ ఆవరంలోకి మద్యపానం దూమపానాలు సేవించి రాకూడదని వారు గ్రామస్తులకు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు తెలిపారు.

## యువచైతన్య గ్రూప్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

*శాయంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



యువ చైతన్య గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజలు, యువత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని తహరాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కుక్కల బిక్షపతి అన్నారు. తనవంతుగా యువ చైతన్య గ్రూప్‌కు 40వేల విలువ గల అమ్లిఫయర్, సౌండ్ బాక్సులను బహూకరించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరినీ దుర్గమ్మ చల్లగా చూడాలని ఎలాంట అవాంచనీయ సంఘటనలు జరగకుండా యువత ముందుకు పోవాలని కోరారు. మాజీ సర్పంచ్ చిన్న రాజేందర్, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రేణికుంట్ల సదయ్య, మాజీ ఎంపిటిసి నిమ్మల రమేష్,పున్నం పురుషోత్తంరెడ్డి, పూజారి కొమురయ్య, బండారి పైడి, చందనాల సునీల్, రావుల శ్రీనివాస్, కొమ్ముల మల్లిఖార్జున్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.




## ఎస్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో హనుమకొండ బతుకమ్మ సంబురాలు

*హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా సమితి ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలు బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయం అని అన్నారు. రకరకాల పూలతో బతుకమ్మను తమ సుఖదు:ఖాలను పంచుకుంటూ చేసుకునే వేడుకే బతుకమ్మ పండుగ అని అన్నారు. ఆటపాటలతో పాటు మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న వివక్షతలపై అణచివేతలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండల సదాలక్ష్మి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాసమల్ల దీనా, మంచాల రమాదేవి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మహిళా సమాఖ్య నాయకులు గడ్డం లలిత, తిరుమల, మంగ స్వరూప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాలయాలకు పెద్దమ్మతల్లి చిత్రపటానికి బహూకరించడం ఆనవాయితీగా రావాలి

### -మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్

*పర్వతగిరి, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



ముదిరాజ్ కుటుంబంలో జరిగే ప్రతి శుభ కార్యాలయాలకు పెద్దమ్మతల్లి చిత్రపటాన్ని బహూకరించాలని పర్వతగిరి మండలం. ఏనుగల్లు గ్రామంలో మొద్దు పరుశురాములు సరోజన దంపతుల నూతన గృహప్రవేశానికి విచ్చేసిన మేపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేసి పెద్దమ్మతల్లి చిత్రపటాన్ని బహూకరించి మాట్లాడారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇలాంటి శుభ కార్యక్రమాలకు ముదిరాజ్ పెద్దలు పాల్గొని పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని బహూకరిస్తే జాతి అభివృద్ధితో పాటు ఐక్యత పొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, బరిగెల భాస్కర్, పెండ్యాల కృష్ణ, బోనాల రమేష్‌ముదిరాజ్, బోనాల ఎల్లస్వామి, స్వరూప, హేమలత, సుమలత, సుస్మిత ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*పర్వతగిరి, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాదులు ప్రభలకుండా ఉంటాయని గ్రామపంచాయతీ ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్లలో నీటి నిలువలు ఉండడం వల్ల దోమల సంతతి పెరిగి తద్వారా వర్షాకాలం సీజనల్‌లో వ్యాదులు ప్రభలకుండా ఇంటి చుట్టు చెత్తాచెదారం, నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలన్నారు. గ్రామపంచాయతి కారోబార్ కరుణాకర్, అంగన్‌వాడి సిబ్బంది, ఏఎన్ఎం హేమలత, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీని లాంఛనంగా ప్రారంభించిన మంత్రి సీతక్క

-మత్స్యకారుల అభివృద్ధికి మెరుగైన ప్రణాళికలు
-ప్రమాదవశాత్తు మృతి చెం దిన మత్స్యకారుల కుటుంబాలకు అండగా నిలుస్తాం
-మత్స్యకారులని కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం



ములుగు జిల్లా ప్రభాతవార్త :

మత్స్యకారుల జీవనోపాధికి అండగా నిలుస్తున్న రాయితీ చేప పిల్లల పంపిణీ ములుగు జిల్లాలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరాశాఖ, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ములుగు మండలం జాకారం గ్రామంలోని ఊర చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకరక్ టి.ఎస్, మత్స్యకార సహకార సంఘాల సంస్థ చైర్మన్ మెట్టు సాయికుమార్‌లతో కలిసి చేప పిల్లలను చెరువులో వదిలారు. 18,700 చేప పిల్లలు 80-100 ఎంఎం సైజు గల కెట్లు, రవ్వ, మెరిగే అను మూడు రకాల చేప పిల్లలను వదిలి గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందా లేదా అనే సందిగ్ధతకు తెరదించారు. జిల్లాలో చేపల పెంపకానికి ప్రత్యేక కార్యచరణ చేపడుతున్నామని, మంత్రి సీతక్క తెలియజేశారు. ములుగు జిల్లాలో సమృద్ధిగా చెరువులు, కుంటలు, సరస్సులు పెద్దగా ఉన్నాయిని చేపల పెంపకానికి జిల్లాలో అనువైన నీటి వనరులు ఉన్నాయన్నారు. మత్స్యకారులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని మంత్రి సీతక్క అన్నారు. మత్స్యకారులను ఆదుకోవడంలో గత ప్రభుత్వం వైఫల్య మైందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కార్యచరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ ముందుకు పోతున్నారని అన్నారు. ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు పోవడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో అధిక మొత్తంలో చేపల పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను చేపడుతుందని అన్నారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో గిరిజనులు చెరువులలో, కుంటలలో చేపలు పెంచడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ఇప్పటికే చేప పిల్లలను పంపిణీ చేసిందని అని అన్నారు. ఎదుగుతున్న నాయకులను ఏ తరహాలో చూస్తారో అదే తరహాలో చేపలను పెంపకం చేయాలని పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. వచ్చే సంవత్సరం జూలై, ఆగస్టు మాసంలో చేప పిల్లల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని మంత్రి హామీ ఇచ్చారు. మత్స్యకారుల కోసం మండల,జిల్లా కేంద్రాల్లో భవన నిర్మాణాల కోసం ప్రణాళిక సిద్ధం చేశామని, చేపల వేట కోసం వెళ్లిన మత్స్యకారులను ఆదుకోవడంలో విఫలమైందని, ముదిరాజులు రాజకీయంగా ఎదగడానికి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను కేటాయించి సభలకు పంపించిందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు తహశీల్దార్ విజయభాస్కర్, ఎంపిడివో రామకృష్ణ, మత్స్యశాఖ అధికారి అవినాష్, మత్స్యకార కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



**మొదటి విడతగా 75 లక్షల చేప పిల్లల పంపిణీకి సర్వం సిద్ధం**

**-అవినాష్,జిల్లా మత్స్యశాఖ అధికారి, ములుగు జిల్లా**

మత్స్యకారుల అభివృద్ధికి అండగా నిలువాలనే ఉద్దేశంతో గతంలో మాదిరిగానే 100 శాతం రాయితీపై చేప పిల్లలను జలాశయాలలో వదలాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1 కోటి 57 లక్షల చేప పిల్లల సీడ్స్ అందజేసే ప్రక్రియలో ముందుగా 50 శాతం అంటే సుమారు 75 లక్షల చేప పిల్లల పంపిణీ అక్టోబర్ 7వ తేదీ నుంచి ప్రారంభిస్తాం. జాకారం ఊర చెరువులో ఇంకా సుమారు 25 వేల చేప పిల్లలను వదలాలి. మొదటి విడత పూర్తయిన వెంటనే మిగిలిన 50 శాతం చేప పిల్లలన్ని కూడా నిర్ణీత సమయంలో పంపిణీ చేస్తాం. ములుగు జిల్లాలో మత్స్యకార సహకార సంఘాలు 50, సహకార సంఘాల్లోని సభ్యులు 4426 మంది, రిజర్వాయర్లు, చెరువులు 493, జిల్లాలో పంపిణీ చేసే చేప పిల్లల సంఖ్య 1 కోటి 57 లోల 18 వేల 926, పంపిణీ చేసే చేప పిల్లల విలువ 1 కోటి 73 లక్షల 14 వేల 228 రూపాయలని చెప్పారు.

# ములుగు వార్త

## రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ ను కలిసిన ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు

శాలువా కప్పి సన్మానించి నాయకులు

ములుగు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :



ములుగు జిల్లా కు చేప పిల్లల పంపిణీ కోసం విచ్చేసిన రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయిని ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో జిల్లా కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో ములుగు జిల్లా స్థితిగతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, నాయకులు దోలి రమేష్, బొచ్చు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ జనాభా దామాషా ప్రకారం వర్గీకరణను చేపట్టాలి

వెంటనే జీవో జారీచేసి అమలు చేయాలి
సుప్రీం కోర్టులో మాలలు వేసిన పిటీషన్‌ను సుప్రీం ధర్మాసనం కొట్టివేయడం హర్షణీయం
చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు

ములుగు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :

జనాభా దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల వర్గీకరణకు వెంటనే జీవో జారీ చేసి అమలు చేయాలని చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు సుప్రీం కోర్టులో వేసిన పిటీషన్‌ను సుప్రీం కోర్టు ధర్మాసనం గురువారం కొట్టివేయడం హర్షణీయమని ఆయన తెలిపారు. ఎస్సీ ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగు వలసిందేనని సుప్రీం కోర్టు ధర్మాసనం మరోసారి తెలియ జేసిందని ఆయన పేర్కొన్నారు. 30 సంవత్సరాల నుండి మాదిగ మరియు ఉప కులాలు సుదీర్ఘమైన పోరాటం అనంతరం భారత దేశ సర్వోన్నత న్యాయ స్థానం ఎస్సీని ఉప వర్గీకరణ చేయవచ్చునని తీర్పు ఇచ్చారని అన్నారు. ఆర్టికల్ 341 వర్గీకరణకు అడ్డంకి కాదని, షెడ్యూల్ కులాలను మార్చడానికి గాని లేదా ఇతర కులాలను ఇందులో చేర్చడానికి అనుమతించదని ప్రస్తుతం ఉన్న 59 కులాలను వర్గీకరణ ఆయా రాష్ట్రాలలో ఉన్న కులాల సామాజిక ఆర్థిక రాజకీయ విద్య సంస్కృతి వృత్తి అసమానతల ఆధారంగా వర్గీకరణ చేయవచ్చునని మెజార్టీ న్యాయమూర్తులు సంచలనమైన తీర్పు ఇచ్చారని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పును చిందు హక్కుల పోరాట సమితి స్వాగతిస్తుందని, 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో చిందు కులస్తులు సామాజిక ఆర్థి రాజకీయ విద్య ఉద్యోగం సంక్షేమ రంగాల్లో అత్యంత వెనుకబడి దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని ఆయన ఆవేదన చెందారు. దళితుల్లో దళితులుగా, అంటరాని వారిలో అంటరాని వారిగా కాలం వెళ్లదీస్తున్నారని అనాది కాలం నుండి చిందు యక్షగానా రామాయణ, మహాభారత, పురాణాలను నీతి నియమాలను న్యాయం, ధర్మాలను సమాజానికి వారి ఆట పాటల ద్వారా అందిస్తున్నారని వెంకటేశ్వర్లు తెలిపారు. వీరిని 1976 లో రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ఎస్సీ జాబితాలో చేర్చినారని, చిందు కులస్తులు మాదిగ అశ్రిత కులముగా ఉంటూ వస్తున్నారని ఆయన వివరించారు. కులవృత్తి లేక సినిమా, టీవీ మొదలగు ప్రసార సాధనాల వల్ల చిందులు కూలీ పనులకు పోయి కార్మికులుగా చిరు వ్యాపారులుగా జీవితం గడుపుతున్నారని అన్నారు.

**చిందులకు విద్య అందని ద్రాక్షేనా..?**

చిందు కళాకారులుగా ఊరు ఊరు తిరగడం మూలంగా, సరైన అవకాశం లేక స్థిర నివాసం లేక విద్యకు చిందు కులస్తులు విద్యకు దూరంగా ఉన్నారని తెలిపారు. కొద్దో గొప్పో చదువుకున్నప్పటికీ పై చదువులకు వెళ్లడానికి దశాబ్ద కాలం వరకు కుల ధృవీకరణ ఇచ్చే గతిలేదని, దీనితో రిజర్వేషన్ ఫలాలు అందక నూటికి 25 శాతం వరకు కూడా ఉన్నత చదువులు చదువుకున్న దాఖలాలు లేవని తెలిపారు. చదువులు అంతంత మాత్రమే ఐనప్పుడు ఉద్యోగాల ఊసే లేదని, ఒక వేళ ఉన్నా వాళ్లను వేళ్ల మీద లెక్క బెట్టవచ్చునని, ఆర్థిక సంక్షేమ రంగాల్లో చిందులది అధమ స్థానమని ఆయన వివరించారు. దశాబ్ద కాలంగా చిందు ప్రజలు నిరాధారణకు, అవమానాలకు అవహేళనకు గురవుతున్నారని, కనీసం ఉండడానికి ఇండ్లు లేక స్థిర చర ఆస్తులు లేక వ్యవసాయ భూములు లేక నలిగిపోతున్నారని ఆయన అన్నారు.

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లు ఖర్చు చేసిన చిందులకు ఒక్క పైసా చెందలేదు...**

ఎస్సీల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేసినప్పటికీ చిందులకు పది సంవత్సరాలుగా ఎస్సీలకు కేటాయించిన వివిధ కార్పోరేషన్, దళిత బంధు సంక్షేమ పథకాల్లో సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం 39 శాతం ఉన్న మాదిగలు 70 శాతం పథకాలు, 27 శాతం ఉన్న మాలలు 24 శాతం ప్రయోజనాలు అనుభవిస్తే, మిగతా 57 ఉప కులాలు మొత్తం కలిపి 34 శాతం జనాభా ఉన్న వీళ్లు కేవలం 6 శాతం మాత్రమే సంక్షేమ ప్రయోజనాలు అనుభవించారని ఆయన వివరించారు. ఉప కులాలలో అనుభవించిన పథకాల్లో నేతకాని 2 శాతం, మెచి



కులస్తులు 1 శాతం, మిగతా 53 ఉపకులాలు 1 శాతం మాత్రమే అనుభవించారని వెంకటేశ్వర్లు గణాంకాల ప్రకారం తెలిపారు.

**57 ఉపకులాల జనాభా 23 లక్షల 14 వేలు అందులో చిందులు 3 లక్షలు ఉన్నారు...**

57 ఉపకులాల జనాభా 23 లక్షల 14 వేల 920 ఉన్నదని, ఇందులో చిందు కులస్తుల జనాభా సుమారు 3 లక్షలు ఉన్నారని వెంకటేశ్వర్లు తెలిపారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమీషన్ ను లేదా కమిటీని వేసి ఎస్సీ 59 ఉప కులాల జనాభాను సేకరించి ఆర్థిక సామాజిక స్థితిగతులను, సంస్కృతి ఆచారాలను బట్టి మరియు ఉపకులాల నాయకులతో చర్చించి సూచనలు సలహాలు తీసుకొని గ్రూపులు ఏర్పాటు చేసి, మాల మాదిగలను ఎవ్వరిని కలవకుండా రెండు గ్రూపులలను వేరు వేరుగా ఉంచాలని సూచించారు. 57 ఉప కులాలను వారి వారి వృత్తిపరంగా సాంస్కృతుల ఆధారంగా శాస్త్రీయ పద్ధతిలో వర్గీకరణ చేసి అన్యాయానికి గురైన ఉపకులాలకు న్యాయం చేయాలని తెలిపారు. గతంలో చేసిన వర్గీకరణను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించలేదని చిందు హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తుంది.

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా నార్లాపురంలో పనులు...!





ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ముమ్మరంగా పనులు
గ్రామంలోని రోడ్లన్నీ చెత్త, చెదారం లేకండా తొలగింపు
సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు
పంచాయతీ కార్యదర్శి, ఎంపివో పరిశీలనలో పనులు
అధికారుల సేవలను అభినందిస్తున్న ప్రజలు

**తాడ్వాయి,అక్టోబర్ 04, ప్రభాతవార్త:** ప్రజల కోసం పని చేయాలని వారు ఆరోగ్యంగా ఉండాలని తపన అందరిలో ఉండదు. వచ్చామా, పోయామా అనే విధంగా ఉంటారు. కానీ ఇక్కడ ఆ విధంగా కాకుండా కచ్చితంతో పని చేయాలనే లక్ష్యంగా పని చేస్తున్నారు. తాడ్వాయి మండలం, నార్లాపూర్‌లో గ్రామమంతా అద్దంలా మెరిసిపోతుంది. అధికారులు చేపట్టే పనులు కూడా ఆ విధంగా ఉన్నాయి. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడ్డారు. రోడ్డుకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లడం, దుర్వాసన రాకుండా మురుగు గుంటల్లో పెనాయిల్ స్ప్రే చేస్తున్నారు. అంతే కాకుండా గ్రామంలోని వార్డుల వారిగా చెత్తా చెదారం లేకుండా పంచాయతీ కార్మికులు పనులు చేస్తున్నారు. ఈ పనులను పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ ఎంపివో శ్రీధర్‌రావు పరిశీలిస్తున్నారు. పారిశుధ్య పనులతో ఆ గ్రామమంతా పరిశుభ్రంగా క లకలలాడుతుంది. గ్రామాన్ని సందర్శించిన అధికారులు పరిశీలించి ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ విధంగా పనులు చేయించాలని అభినందించారు. పంచాయతీ కార్యదర్శి , కారోబార్, కార్మికులు గ్రామంలోకి వచ్చినప్పటి నుండి సాయంత్రం వరకు గ్రామంలోనే ఉంటారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు విద్యార్థులు, మహిళలు, రైతులు , నిరుద్యోగులు తెలిపితే నివేదికలు నమోదు చేస్తారు. గ్రామ సభలో జరిగిన విషయాలన్నీ రిజిష్టర్లలో నమోదు చేసుకుంటారు. ఈ విషయాలన్నీ మండల అభివృద్ధి అధికారులకు నివేదిక రూపంలో సమర్పించుకుంటారు. గ్రామంలోని వార్డుల వారిగా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జీపి కార్మికులతో పనులు చేయించడమే కాకుండా గ్రామ సభను నిర్వహిస్తున్నారు. గ్రామంలో చేపట్టిన పనులను గ్రామ సభలో చర్చిస్తున్నారు. ప్రజల ఇష్టం మేరకే ఈ పనులు చేపట్టడం జరుగుతుంది. మండలంలోనే ఈ గ్రామ పంచాయతీ ముందంజలో ఉంది.

# బాల వికాస ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యం

-మంచినీటి సదుపాయాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలి
-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్



**గోవిందరావుపేట ప్రభాతవార్త :** ప్రజలకు సురక్షిత నీరు అందించడమే లక్ష్యంగా బాల వికాస కేంద్రాలు ముందుకు సాగుతున్నాయని, మహిళా సంఘాలను ప్రోత్సహించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో బాల వికాస సహకారంతో ఏర్పాటు చేసిన మంచినీటి సదుపాయాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి పైడాకుల అశోక్ విచ్చేసి నూతనంగా ఏర్పాటు చేసిన సురక్షిత మంచినీటి కేంద్రాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ కూడా మంచినీటి కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. బాల వికాస కేంద్రాలు ముఖ్యంగా ప్రజలకు సురక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, అలాగే వితంతువుల సాధికారత, అనాథ పిల్లలను అక్కున చేర్చుకుని ఉచిత విద్య అందించి ప్రయోజకులను చేయడంలో కీలకపాత్ర పోషిస్తుందని, వృద్ధులు మరియు నిరాశ్రయులకు అండగా నిలబడి వారికి ఆశ్రయాన్ని ఇస్తుందని, కరోనా సమయంలో కూడా వారు కరోనా గురించి అవగాహన కల్పిస్తూ, కరోనా బారిన పడిన వారిని ఎలా చూసుకోవాలని అని వారి కుటుంబ సభ్యులకు తెలియజేస్తూ ప్రజలందరికి అండగా ఉండేది బాల వికాస కేంద్రం అని అన్నారు. బాల వికాస కేంద్రం ఏర్పాటు చేసిన సురక్షిత మంచినీటి కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అభివృద్ధి అధికారి జవహర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జితేందర్‌రెడ్డి, బాల వికాస ఎండి మదన్‌మోహన్‌రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ బాల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాశం మాధవరెడ్డి, జెట్టి సోమయ్య, పన్నాల ఎల్లారెడ్డి, చింత క్రాంతి, బేతి దేవేందర్‌రెడ్డి, పాలెం యాదగిరి, రాజబాబు, గంప సురేష్, మార్కాల రాజశేఖర్‌రెడ్డి, బండపెల్లి శివుడు, దీకొండ భరత్, తుమ్మల శివ, బాల వికాసం మహిళా కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

## మోతే ఓటి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

- రోడ్డు మరమ్మత్తులకు తక్షణ చర్యలు
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి మండల పరిదిలోని గుమ్లాపూర్, సాంబయ్యపల్లి, కాట్నపల్లి, మల్లన్నపల్లి, చిట్యాలపల్లి తదితర గ్రామాలకు సాగునీరుఅందించే మోతే ఓటి పనులను గుమ్లాపూర్ గ్రామంలో చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం శుక్రవారం పరిశీలించారు. పనులను నాణ్యతతో చేయాలని ఆదేశించారు. జాప్యం చేస్తే సహించేది లేదని అన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అనంతరం కరీంనగర్ లక్షెట్టిపేట ప్రధాని రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఉండి వాహనాదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్న నేపథ్యంలో రుక్మాపూర్ నుండి ఆర్నకొండ వరకు రోడ్డు మరమ్మత్తులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని ఫోన్‌లో కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్పందించి రెండు మూడు రోజులలో పనులు ప్రారంభం అయ్యేలా తక్షణ చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ

## పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం

- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి



**చొప్పదండి ప్రభాతవార్త:** గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి ఈ మేరకు మండల పరిదిలోని గుమ్లాపూర్ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో 3లో నిర్వహించిన శుక్రవారం సభలో పాల్గొని మాట్లాడారు. మహిళలు సరియైన పోషకాహారం తీసుకుంటే రక్తహీనత సంభవించదని అన్నారు. ప్రతినెల అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చి బరువులు, ఎత్తులు చూసుకోవాలని కోరారు. అనంతరం అంగన్‌వాడిలో బతుకమ్మఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితి కార్యదర్శి అభినవ్, అంగన్‌వాడి ఉపాధ్యాయులు బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

## ములుగు డిపీఓను పరామర్శించిన మంత్రి సీతక్క

*ములుగు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా డిపీఓగా పనిచేస్తున్న ఒంటేరు దేవరాజ్ తండ్రి ఒంటేరు సారయ్య ఇటీవల మరణించగా, విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క వారి కుటుంబాన్ని పరామర్శించి, మృతుడు సారయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రజారోగ్యంపై సర్కార్ ప్రత్యేక శ్రద్ధ

రూ.21.90 లక్షల చెక్కులు పంపిణీ...
మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ..



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** ప్రజారోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ అన్నారు. శుక్రవారం ఎల్‌ఎండీ కాలనీలోని ప్రజాభవన్ (క్యాంపు కార్యాలయం) తిమ్మాపూర్ మండలానికి చెందిన 81 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైనరూ.21.90 లక్షల రూపాయాల చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం హస్పత్రుల్లో మౌళిక వసతులు కల్పిస్తుందన్నారు.జిల్లాల్లో ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలతో పాటుగా మండలాల్లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఉప కేంద్రాల్లోను మందులు అందుబాటులో ఉంచుతుందన్నారు. నిరుపేదలు సీఎం సహాయ నిధి నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయివేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న నిరుపేదలకు వైద్యం కోసం వెచ్చించిన మొత్తంలో కొంత సహాయం అందించడం ద్వారా వారిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం నిరుపేదలు సమర్పించిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఆ కారణంగానే త్వరిత గతిన సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల మంజూరూ అవుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.పెండింగ్ బిల్లుల కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు ఎల్కపల్లి సంపత్,ఎలుక శ్రీధర్, ఎలుక రాజు,సముద్రాల లక్ష్మణ్,బండారి రమేష్,చింతల లక్ష్మారెడ్డి,తూముల శ్రీనివాస్, బుదారపు శ్రీనివాస్,నగునూరి శ్రీనివాస్ ,మార్క నర్సయ్య, రెడ్డిగానిరాజు, జొన్నగడ్డల లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్,అక్టోబర్4,(ప్రభాతవార్త): జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణం, అంగన్వాడి కేంద్రంలో మరమత్తులు, పెయింటింగ్స్ తదితర పనులను పూర్తి చేయాలన్నారు. అన్ని విభాగాల అభివృద్ధి



పనులు పూర్తిచేసి నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలని సిపిఐ సూచనల మేరకు జిల్లాలో ఆరు జిన్నింగ్ మిల్లుల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని అట్టి కేంద్రాలను తనిఖీ చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విభాగాల అధికారులు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని కొనుగోళ్ల విషయంలో ఎలాంటి జాప్యం జరుగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు లెనిన్, డేవిడ్, అదనపు ఎస్పి చెన్నయ్య, ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, ఆయా శాఖల అధికారులు బిచ్చునాయక్, విద్యాసాగర్, వీరభద్రం, నరేందర్, వెంకటేశ్వర్లు, విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేసిన యువత

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కూడలి వద్ద ప్రమాదకరమైన మూలమలుపు ఉంది. వాహనదారులు నిత్యం రాకపోకల వల్ల చిన్నచిన్న ప్రమాదాలు జరుగుతున్నాయని దానిని దృష్టిలో పెట్టుకొని రెయిన్‌బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోడ్డుప్రమాదాలను నియంత్రించేందుకు శుక్రవారం స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అంకం రాజు, ఉపాధ్యక్షుడు జొన్నగోని రవీందర్, సభ్యులు హరిప్రసాద్, అక్తర్, సాంబరాజు పాల్గొన్నారు.



## శ్రీ గాయత్రి దేవి అలంకరణలో చండిక అమ్మవారు

**- శ్రీసోమేశ్వర ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శ్రీ గాయత్రి దేవి అలంకరణలో చండి అమ్మవారు భక్తులకుదర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, చండీ ఉపాసకులు అయ్యదేవర నాగరాజుశర్మ, అర్చకులు డీవీఆర్ శర్మ, అనిల్‌కుమార్‌శర్మ, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**-ఎంపి బలరాంనాయక్**

మరిపెడ,అక్టోబర్4,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంలో సబ్బండవర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రం ఆడిటోరియంలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్స్‌లను మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో దామెరచెరువులో ఉచిత చేప పిల్లలను డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్‌తో కలిసి వదిలారు. అనంతరం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన



సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం దశలవారిగా అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కల్లుగీత కార్మికులకు ప్రమాదాల నుండి కాపాడేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కాటమయ్య రక్షణ కవచం కిట్స్‌లను పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులకు 2లక్షల రూపాయల రుణమాఫిని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కొరకు చెరువుల్లో, కుంటల్లో ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని మత్స్యకార్మికులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వి.యుగంధర్‌రెడ్డి, రాంలాల్, ఐలమల్లు, తాజుద్దీన్, బట్టునాయక్, జిల్లా ఫిషరీస్ అధికారి వీరన్న, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ విష్ణు, రాజు, శ్రీపతి, వేణు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయం : డిఎంహెచ్ఓ

తొర్రూరు,అక్టోబర్ 04,(ప్రభాతవార్త): తొర్రూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం చాలా అభినందనీయమని డీఎంహెచ్‌ఓ డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. శుక్రవారం స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో కీర్తి శేషులు దుర్గరాజు వెంకట్రామారావు స్మారకార్థం తొర్రూరు ప్రైవేటు డాక్టర్స్ మెడికల్ అసోసియేషన్ వారి ఆర్థిక సహకారంతో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మురళీధర్ మాట్లాడుతూ



సమాజంలో ప్రజలకు అవసరమయ్యే కార్యక్రమాలు నిర్వహించడంలో లయన్స్ ముందుంటుందని సీజనల్ వ్యాధులు సాధారణ ఆరోగ్య సమస్యలు ఈ మాసంలోనే ఎక్కువగా వస్తుంటాయిని ఇలాంటి ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో 382 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 25 మందికి కంటి ఆపరేషన్‌లు అవసరమని నిర్ధారణ చేయనైనది. సిఐ జగదీష్ లయన్ డాక్టర్ యాదగిరి రెడ్డి, వార్డ్ ప్రెసిడెంట్ పిడిజి లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, పిడిజి లక్ష్మీనరసింహారావు, వెంకట్‌రెడ్డి, డాక్టర్ శారద, విశ్వేశ్వరరావు, ఆరుట్ల వేణుగోపాల్, శ్రీదేవి, లయన్ ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి శంకర్, వీరభద్రరావు, దామెర సరేష్, దారం కుమారస్వామి, రవిందర్ రెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మంచినీటి శుద్ధీకరణ సక్రమంగా జరగాలి

**నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడండి**

**నగర మేయర్ గుండు సుధారాణి**

**దేశాయిపేట ఫిల్టర్ బెడ్ ఆకస్మిక తనిఖీ**

పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 04, (ప్రభాతవార్త): ఫిల్టర్‌బెడ్‌లో మంచినీటి శుద్ధీకరణ సక్రమంగా జరగాలని అలాగే నీటి సరఫరాలో ప్రజలకు అవాంతరాలు లేకుండా చూడాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. దేశాయిపేటలోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్‌ను మేయర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నీటి సరఫరా తీరు, నీటి నాణ్యత నిర్ధారణను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధర్మాసాగర్ నుంచి వచ్చే నీటనిలో (రా వాటర్) మలినాలు తొలగించడానికి అందులో కలిపే రసాయనాల మోతాదును మేయర్ అడిగి తెలుసుకున్నారు. నీటిలో మురికి సాంద్రత పెరిగినందున ఆలంతో పాటు క్లోరిన్ డోసు పెంచి శుద్ధీకరించాలన్నారు. నీటి నాణ్యత ఆధారంగా కార్బన్‌ను జత చేయాలని సూచించారు. నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు మేయర్ సూచించారు. అంతకు ముందు నీటి నాణ్యత నిర్ధారణకు నిర్వహించిన పరీక్షలను మేయర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డిఇలు రంగారావు, ఏఈ కృష్ణమూర్తి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# సమర్థవంతంగా డిజిటల్ హెల్త్‌కార్డుల సర్వే

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వన్‌భాషా**

జనగామ టౌన్, అక్టోబరు 4 (ప్రభాతవార్త): జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన కుటుంబ డిజిటల్ హెల్త్‌కార్డుల సర్వే ప్రక్రియను అధికారులు సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్ జీపీ పరిధిలోగల పెద్దతండా వై లో నిర్వహిస్తున్న డిజిటల్ హెల్త్ కార్డు సర్వేను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా పర్యవేక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 3నుంచి 7వ తేదీ వరకు ఐదురోజుల పాటు జరిగే ఈ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతీ ఇంటికి వెళ్లి ఆయా కుటుంబాల



సమగ్ర వివరాలను సేకరించి సరైన విధంగా నమోదు చేయాలని సూచించగా అధికారులు సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా చేస్తున్నా రన్నారు. ఈసర్వేకోసం క్షేత్రస్థాయిలో నోడల్ అధికారులను, సమన్వయ అధికారులను, వివిధ శాఖల అధికారులతో బృందాలను కలెక్టర్ నియమించామన్నారు. ఈమేరకు జనగామకు సంబంధించి జనగామ మండలంలోని పెద్దతండా వై పరిధిలో 138కుటుంబాలను, మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే24 వార్డులోని పాతబీట్ బజారు, కుర్మవాడ, నాగులకుంటలోని 423కుటుంబాలను, అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన రఘునాథపల్లి మండలంలోని కన్నాయిపల్లిలో 196, మాధారంలో 178కుటుంబాలు అదేవిధగా పాలకుర్తికి సంబంధించి పాలకుర్తి మండలం రాఘవాపురం గ్రామంలో 165కుటుంబాల్లో సర్వే తుదిదశకు చేరుకుందని కలెక్టర్ తెలిపారు. సర్వేను ఎంత బాధ్యతగా వేగవంతంగా చేస్తున్నారో అదేవిధంగా ఎంపికచేసిన ప్రతీ కుటుంబం వివరాలను కూడా అంతేబాధ్యతగా పక్కాగా చెక్ చేయాలన్నారు. సర్వేకు సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, ప్రజలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జడ్పీ సీఈవో సరిత, ఎంపీడీవోసంపత్, సర్వే బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కంకణ దీక్ష స్వీకరించిన నన్నపునేని





**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 04, ప్రభాతవార్త**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ భద్రకాళి ఆలయలో అమ్మవారి కంకణ కట్టుకుని దేవీమాత దీక్ష స్వీకరించారు. 28వ డివిజన్‌లో ఎన్నో సంవత్సరాల నుంచి అమ్మవారిని ప్రతిష్టించి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్న స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ అమ్మవారి మండపానికి వెళ్లి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం గందె నవీన్ అమ్మవారి శేషవస్త్రంతో నరేందర్‌ని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు నిందితుల అరెస్ట్

### రిమాండ్‌కు తరలించిన పోలీసులు
### వివరాలు వెల్లడించిన ఏసిపి



**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 04, ప్రభాతవార్త :** ఫార్మసీ విద్యార్థినిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ముగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు వివరాలను ఏసిపి వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ మీడియాకు వివరించారు. భూపాలపల్లి హనుమాన్ నగర్‌కి చెందిన తాటిశివకుమార్ అలియాస్ జెట్టి, ఇతని తండ్రి భూపాలపల్లిలో సింగరేణిలో మజ్దూర్‌గా పని చేస్తాడు. శివరాజ్ కుమార్ బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, లక్నేపల్లిలో బిటెక్ రెండో సంవత్సరం సిఎస్ఈ చదువుతున్నాడు. అతనికి గోదావరి ఖనికి చెందిన కూచన మణిదీప్ ఫ్యామిలీ ఫ్రెండ్, అతని ద్వారా తన కాలేజీలో సిఇసి ఫైనల్ ఇయర్ చదువుతున్న కొడం వివేక్‌తో పరిచయం ఉంది. కాగా భూపాలపల్లిలో తన స్నేహితుల పుట్టపాక శరత్ ద్వారా బాధితురాలు మూడు సంవత్సరాల క్రితం పరిచయం అయింది. ఈ క్రమంలో ఆమెతో ఫోనులో తరుచూ మాట్లాడుకునే వారు. ఈ నేపథ్యంలో తన ప్రేమను ఆమెకు తెలపగా యువతి నిరాకరిచింది. ఇరువురం స్నేహితులుగానే ఉందామని తెలపగా సరే అంగీకరించాడు. తన ప్రేమను నిరాకరించిన ఆమెను ఎలాగైనా అనుభవించాలని నిర్ణయించుకున్నాడు. అప్పటి నుంచి తరుచూ ఆమెతో ఫోనులో మాట్లాడున్న క్రమంలో సెప్టెంబర్ 15న మణిదీప్, శివరాజ్, వివేక్‌లను కలవడానికి బిట్స్ కాలేజీకి వెళ్లాడు. తర్వాత మణిదీప్ ఎక్కడికైనా వెళ్లి భోజనం చేద్దామని అడిగాడు. శివరాజ్ కమార్ బాధితురాలి గురించి స్నేహితులకు చెప్పి ఆమెను ఎలాగైనా అనుభవించాలని తన మనసులో మాట మణిదీప్, వివేక్‌లకు తెలిపాడు. తాము సహకరిస్తే తమకు కూడా అవకాశం ఇవ్వాలని వారు తమ దుర్బుద్ధిని బయట పెట్టారు. అందుకు శివరాజ్ సరేనని ముగ్గురు కలిసి పథకం ప్రకారం ఎప్పటిలాగే ఆమెకు ఫోను చేసి బయట భోజనం చేద్దామని ఆమెను నమ్మించాడు. ముగ్గురు బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజీ గేటు ముందు కారు ఆపి వేచి చూస్తున్నారు. ఆమె రాగానే అతనితో మరో ఇద్దరు యువకులు ఉండడం చూసి అతనితో వెళ్లేందుకు నిరాకరించగా శివరాజ్ ఆమె చేయి పట్టుకుని బలవంతంగా కారులోకి లాగి తన పక్కన కూర్చోబెట్టుకున్నాడు. వరంగల్‌లోని దేవాలయానికి వెళ్లిన తర్వాత హోటల్‌లో భోజనం చేద్దామని, తమ మాట వినకుంటే ఇక్కడే చంపుతామని బెదిరించారు. వరంగల్ రాగానే పోచమ్మ మైదాన్ దగ్గరలో ఉన్న మద్యం షాపులో 3 బీర్లు కొని బస్టాండ్ సమీపంలోని క్రిస్టల్ ఒయో లాడ్జికి తీసుకెళ్లారు. అనుకున్న ప్రకారం ముగ్గురు ఆమెపై అత్యాచారం చేశారు. ఆమె అరుస్తున్న కేకలు వినిపించగా లాడ్జి సిబ్బంది విచ్చ వాళ్లను రూమ్ ఖాళీ చేయాలని తెలపగా ఆ ముగ్గురితో పాటు బాధితురాలు కూడా బయటకు వెళ్లిపోయింది. ఆమె వెళ్లిపోతున్న క్రమంలో జరిగిన విషయం ఎవరికైనా చెబితే రైలు కింద పడేసి చంపుతామని బెదిరించారు. ఈ విషయం కాలేజీలో చెబితే ఎగ్జామ్స్ రాయన్వీరని భయపడి ఇంట్లో కూడా చెప్పలేదు. ఎగ్జామ్స్ అనంతరం ఇంటికి వెళ్లి తల్లికి జరిగిన సంఘటన గురించి తెలుపగా వెంటనే ఆమె వరంగల్ సిపిని ఆశ్రయించి ఇంతేజార్గంజ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. ఇన్స్‌పెక్టర్ మచ్చా శివకుమార్ నేతృత్వంలో నిందితుల కోసం పోలీసులు వేట మొదలు పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న ఆ ముగ్గురు కలిసి వాళ్ల కాలేజీ ముందు ఉన్న గురుకుల పాఠశాల ప్రహారీ గోడ పక్కన మహేశ్వరం వెళ్లే కచ్చారోడ్డులో పోలీసులకు లొంగిపోదామని నిర్ణయించుకున్నారు. అంతలోనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ముగ్గురి నుండి సెల్‌ఫోన్లతో పాటు మణిదీప్ నుంచి కారును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇంతేజార్గంజ్ సిఐ మచ్చా శివకుమార్ నిందితులైన ఆ ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం మీడియా సమావేశంలో ఏసిపి నందిరాం నాయక్ కేసు వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో శివకుమార్‌తో పాటు దర్యాప్తుకు సహకరించిన పోలీసు సిబ్బందిని ఏసిపి అభినందించారు.

# జెండా గద్దెలు ధ్వంసం

### బీజేపీ ఆధ్వర్యంలో నిరసన, రాస్తారోకో

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 04, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్‌నందుగల బీజేపీ జెండా గద్దె మరియు చత్రపతి శివాజీ మహరాజ్ జెండా గద్దెలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ దుశ్చర్యకు నిరసనగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గాడిచర్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో వైజంక్షన్ నందు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సరికొండ బలరామ్ హాజరై మాట్లాడుతూ జెండా గద్దెలను ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య అని మండి పడ్డారు. ఈ సంఘటన కావాలనే కొంత మంది ఉద్దేశపూర్వకంగా చేశారని, బతుకమ్మ వేడులకు మంత్రి సీతక్క హాజరైన సందర్భంలో జెండా గద్దెలు అడ్డుగా ఉన్నాయనే నెపంతో ఉద్దేశ పూర్వకంగానే ధ్వంసం చేశారనే ఆరోపించారు. ఆ నాడు శివాజీ మహరాజ్ లేకుంటే ఈ రోజు హిందూ సమాజమే ఉండేది కాదని, యావత్ హిందూ సమాజం గర్వించదగిన మహనీయుడు చత్రపతి శివాజి మహరాజ్ అని చరిత్ర తెలియని మూర్ఖులు జెండా గద్దెల కూల్చివేతకు పాల్పడ్డారని ఆరోపించారు. జరిగిన సంఘటనపై దుండగులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు . అనంతరం సానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణాకర్‌రావు, రవీంధర్‌రెడ్డి, ఎస్టి మెర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు జనార్ధర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు జనార్ధన్, శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, గడ్డం సత్యం, వినుకొల్లు చక్రవర్తి, మద్దూరు జిల్లా అధ్యక్షులు ఎలేందర్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మహాలక్ష్మీ, మరియు సంపత్, ప్రణయ్, కందకట్ల రమేష్, లొటపిటల అజిత్ , ప్రేమలత, రాధిక, గంగ, బీజేపి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.










## సిఎంహెచ్‌ఓను కలిసిన ఔట్‌సోర్సింగ్ జేఏసి

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 04, ప్రభాతవార్త :** జిడబ్ల్యుఎంసి సిఎంహెచ్‌ఓగా డాక్టర్ రాజిరెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఔట్‌సోర్సింగ్ జెఏసీ ఆధ్వర్యంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ జెఏసి అధ్యక్షులు పుల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి మేకల దేవేంద్రప్రసాద్, శ్రీకాంత్, బైరబోయిన గట్టయ్య యాదవ్, శ్రీకాంత్, సంపత్, పైడయ్య, రాజేందర్, వర్షం స్వామి, తదితరులున్నారు.

## చత్తీస్‌ఘడ్ గొత్తికోయ కూలీలకు లక్షరూపాయలు ఎగవేసినా ఘనుడు

**- అధికారులు సుమోటాగా తీసుకొని లక్షరుపాయలు ఇప్పిచాలి**

**- ఆధివాసుల శ్రమదోపిడి చేసి లక్ష రుపాయలు ఎగవేసినా వ్యక్తిపై కేసు నమోదు చేయాలి**

**ప్రభాతవార్త కన్నాయిగూడెం:** మండలంలోని ఓ గ్రామనికి చెందినా వ్యక్తి పెద్ద రైతు ముసుగులో సత్తీస్‌ఘడ్ రాష్ట్రనికి చెందినా గొత్తికోయలను పనికి పెట్టుకోని 45డిగ్రీల మండుటేండల్లో రెండునెలలు మిర్చి కోతలు కోయించుకోని సుమారు లక్ష రూపాయలు ఇవ్వకుండా ఎగనామం పెట్టినట్టు సమాచారం,పది రోజులకు ఇస్తానని నమ్మబలికి మాయ మాటలలు చెప్పి ఆ అమాయక ఆధివాసులను వారి సత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని వారి స్వగ్రామనికి పంపించాడని, అదే అదనుగా భావించిన వ్యక్తి అప్పటినుండి నెలలు గడసిని వారికి డబ్బులు ఇవ్వకుండా కావాలని ఆధివాసులను అరిగోస పెట్టుతున్నాట్టు వినికిడి,ఆ కూలీలు ఎవ్వరికి చెప్పుకోలేక ఏమి చేయాలో తెలియక దీనా స్థితిలో తము కష్టపడ్డ డబ్బుల కొరకు ఎదురుచుస్తూన్నట్టు,అలాగే మండలంలో కొందరు పెద్దమనుసులకు చెప్పుకుంటున్నాట్టు సమాచారం.ఈ వ్యవహరన్ని సంబదిత అధికారులు సుమోటాగా తీసుకోని వ్యక్తి నుండి ఆధివాసిల కష్టార్జితమైనా లక్ష రూపాయలను అ దుర్మార్గపు వ్యక్తి నుండి ఇప్పించాలని సంబదిత అధికారులను ఏడుకుంటున్నారు.

## ఉపాధి హామీ చట్టంపై 16వ సామాజిక తనిఖీ

**గోవిందరావుపేట, ప్రభాతవార్త:** మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం 1ఏప్రిల్ 2023 నుండి 31 మార్చి 2024కు సంబంధించిన 16వ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం శుక్రవారం నాడు గోవిందరావుపేట మండల ఎంపిడివో జవహార్‌రెడ్డి అధ్యక్షతన ప్రిసైడింగ్ ఆఫీసర్ డి.ఆర్.డి.ఎ ఏ.పి.డి వెంకటనారాయణ, మండల పరిషతళ్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. మండలంలో 2023-24కు గాను 16వ ఉపాధి హామీ చట్టంతో పాటు పలు సంక్షేమ పథకాల సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. 18 గ్రామ పంచాయితీలకు క్షేత్ర సహాయకులు నిర్వహించిన పనులపై తనిఖీ బృందం క్షేత్రస్థాయి పనులపై మండల స్థాయిలో ప్రజావేదిక సభ నిర్వహించి సామాజిక తనిఖీపై గ్రామాల వారిగా నివేదికలను ప్రజాప్రతినిధుల సమక్షంలో చదివి వినిపించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 347 వివిధ రకాల పనులను మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకంలో 2 కోట్ల 14 లక్షల 89 వేల 95 రూపాయల ఖర్చు చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ విజిలెన్స్ ఆఫీసర్ సాంబయ్య, ఎస్,క్యూ,సి.ఓ కె.క్రిష్ణయ్య, ఎ.పి.ఓ ప్రసూన, సోషల్ ఆడిట్ ఎస్.ఆర్.పి కోమరయ్య, మండల ఈ.సీ మనోహర్, మండల టెక్నికలళ్ అసిస్టెంట్ రామయ్య, అరుణాకర్, అశోక్, కుమార్,బి.ఎఫ్.టి శ్రీపాల, కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీనివాస్, సురేష్, మండల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సామాజిక తనిఖీ డిఆర్‌పిలు పాల్గొన్నారు.



## అశ్వరావుపల్లి రిజర్వాయర్ నీటిలో కొట్టుకపోయిన పాడిగేదెలు మృతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు వెళ్లే కాలువలోకి సంబంధిత అధికారులు అకస్మాత్తుగా నీరు వదలడంతో కాలువ పక్కన గడ్డి మేస్తున్న మండలంలోని జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన కావటి మహేందర్‌కు చెందిన ఆరుపాడిగేదెలు నీటి ప్రవాహ వేగానికి తట్టుకోలేక కొట్టుకపోగా అందులో నాలుగు పాడిగేదెలు మృతిచెందాయి. రెండుపాడిగేదెలు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. మృతిచెందిన నాలుగు పాడిగేదెల విలువ సుమారు రూ.3లక్షలు ఉంటుందని బాధిత రైతు కావటి మహేందర్ రోధిస్తూ తెలిపాడు. రిజర్వాయర్ నీటిని కాలువలోకి అకస్మాత్తుగా వదలడంతో నీటిలో కొట్టుకపోయిన నాలుగు పాడిగేదెలు మృతి చెందిన బాధిత రైతు కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థికసహాయం అందించి ఆదుకోవాలని జాఫరగూడెం గ్రామస్థులు కోరుతున్నారు.

## జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జీ.చీన్యా అధ్యక్షతన బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, కళాశాల మహిళా లెక్చరర్‌లు, అధ్యాపకులు మహిళా బోధనయేతర సిబ్బంది, అందరూ కలిసి వేడుకలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. విద్యార్థినిలు, అధ్యాపకురాళ్ళు, నాన్ టీచింగ్ స్టాప్‌లు బతుకమ్మ తిరుగుతూ ఆటపాటలతో అలరించారు. కళాశాల ప్రాంగణంలో గల సరస్వతి దేవి విగ్రహం వద్ద కళాశాల ప్రిన్సిపల్ చిన్యా పూలమాల వేసి అలంకరించారు. ఈ సందర్భంగా చీన్యా మాట్లాడుతూ .. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ప్రతి రూపం, బతుకమ్మ సంబురాలు ఘనంగా తెలంగాణ ఆడపడుచులు ప్రపంచంలో నలుమూలల్లో బతుకమ్మ సంద్రపాయాలను అట్టాహాసంగా నిర్వహిస్తారని, ఈ తరుణంలో కళాశాలలో బతుకమ్మ జరుపుకోవడం, సంతోషంగా ఉందని అన్నారు. ఏజీఎంవో సీ.హెచ్.నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవో జీ.శ్రీనివాస్, సీనియర్ అధ్యాపకులు ఎన్.ఎస్.కుమార్, పీ.వీ.ఎస్.ఎన్.మూర్తి, కొండా ముకుందం, లైబ్రరీయన్ పద్మావతి, సాహితి, నరేష్, జరీనా, భాను, శివ, ప్రసాద్, రేష్మ, లక్ష్మి దీపిక, రమేష్, దివ్య, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉమా, ఆదిలక్ష్మి, లక్ష్మయ్య, సాయి, విద్యార్థిని, విద్యార్దులు పాల్గొన్నారు.

## జీసీసీ కార్మికుల పక్షాన పోరాడేది సీఐటీయూ మాత్రమే

**-సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.బీ.నర్సారెడ్డి**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*


జీసీసీ కార్మికుల సమస్యలపై పోరాడేది ఒక సీఐటీయూ మాత్రమే అని ఆ సంఘం పట్టణ కన్వీనర్ ఎం.బీ.నర్సా రెడ్డి అన్నారు. శుక్రవారం జీసీసీ హామాలీ కార్మికులు గత అనేక సంవత్సరాలుగా సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి తమ వేతన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంలో జరుపుకున్న విజయోత్సవాల్లో భాగంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.బీ.నర్సా రెడ్డి వారి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ .. జీసీసీ కార్మికులు గత అనేక సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగా ఈ రోజున కార్మికులందరికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించబడిందని, పీఎఫ్‌ఈఎస్ఐ సౌకర్యం కోసం అనేకసార్లు ధర్నాలు, నిరసనలు, నిరాహార దీక్షలు చేసిన ఫలితంగా మూడవ తేదీన హైద్రాబాద్ కమీషనర్ కార్యాలయంలో వేతన ఒప్పందం కుదిరిందని గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో కార్మిక చట్టాలను కోడ్‌లుగా మార్చిన విధానాన్ని వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో రద్దయ్యేదాక పోరాడుతామని అన్నారు. జీసీసీ హమాలీ నాయకులు సుబ్రహ్మణ్యం, ప్రసాద్, లోకేష్, ముక్తేశ్వరరావు, శేషు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి అండగా ఉంటా

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**- పగిడేరులో బీఆర్ఎస్‌పార్టీ నుంచి 60కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :*



రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలకు, పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై అభిమానంతో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం పగిడేరు ఎస్సీకాలనీలో నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిఒక్క పథకం అర్హులకు అందేలా కృషిచేస్తానన్నారు. తొలుత బీఆర్ఎస్‌పార్టీని వీడి కాంగ్రెస్‌పార్టీలో చేరిన 60కుటుంబాల వారిని ఎమ్మెల్యే పాయం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మాజీ సర్పంచ్ తాటి భిక్షం, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ఏరియా జీఎంకు అఖిలపక్ష కార్మికసంఘాల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ప్రైవేటు సెక్యూరిటీగార్డుల నియామకాల్లో అవినీతికి పాల్పడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, ఉపాధి కోల్పోయిన వార్డుబాయ్‌లకు, ఉపాధి కోసం ఎదురుచూస్తున్న పీడీఎఫ్‌లకు న్యాయం చేయాలని కోరుతూ ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షకార్మికసంఘాల నాయకులు వి.కృష్ణంరాజు, ఎస్.గట్టయ్యయాదవ్, ఆదెర్ల సురేందర్, కె.శ్రీలత, వి.వెంకటరత్నం, ఎస్డీ నాసర్‌పాషా, కిషన్‌నాయక్, కుమారస్వామి, మంగీలాల్, అవినాష్ పాల్గొన్నారు.



## ఆందోళన ఉధృతం చేస్తాం

**- విద్యుత్ జేఏసీ హెచ్చరిక**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :*

రామ గుండంలో నిర్మించ తలపెట్టిన 800మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సింగరేణి, జెన్కో సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించాలని చూస్తే ఆందోళన ఉధృతం చేస్తామని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో బీటీపీఎస్ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామగుండంలో నిర్మించబోయే 800మెగావాట్ల విద్యుత్ ప్లాంటును జెన్కో ఆధ్వర్యంలోనే నిర్మించాలన్నారు. విద్యుత్ కేంద్రాన్ని జెన్కో, సింగరేణి సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం, ఇంధనశాఖ నిర్ణయం తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ నిర్ణయాన్ని వెనకకు తీసుకునే వరకు జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఇతర సంస్థలకు భాగస్వామ్యం కల్పించడం సరైన చర్య కాదని అన్నారు. జేఏసీ నాయకులు బి.రవిప్రసాద్, సీహెచ్.రాజబాబు, రవితేజ, వి.ప్రసాద్, కె.ప్రమ్‌కుమార్, వెంకట్‌రాం, వీరస్వామి, రామచందర్ పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## బీఆర్ఎస్ నాయకుడి మృతిపట్ల ఎమ్మెల్యే నివాళులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు కలకుంట్ల వెంకటయ్య అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. ఈవిషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి వెంకటయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, మాజీ సర్పంచ్ ప్రభుదాస్, భూక్య జూంలాల్‌నాయక్, చెన్నూరి సంజీవులు, తాళ్లపల్లి రాజేశ్వర్, వంగ రామరాజు, శ్రీనివాస్‌రెడ్డి, బూస యాదయ్య, నేతు సత్తయ్య, అంకం శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు అంకం రాజారాం, పాండ్యాల రాజు, సిద్దని మహిపాల్, చింతల జైపాల్, దయాకర్ పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డి కోలుకోవాలని కాంగ్రెస్‌శ్రేణుల పూజలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పాలకుర్తి మండలకేంద్రంలో నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకురినత, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ఝాన్సీ రెడ్డి వ్యక్తిగత సహాయకులు దొంతి విజయేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ సర్పంచ్‌లు వీరమనేని యాకాంతరావు, పోగు శ్రీనివాస్, పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, నాయకులు బిర్రు సోమేశ్వర్, పెనుగొండ రమేష్, బోనగరి సాగర్, గోనె మహేందర్‌రెడ్డి, బైకాని ఐలేష్‌యాదవ్, చిక్కుడు రాములు, గాదెపాక ఎల్లయ్యలతోపాటు కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు పూజలు నిర్వహించారు.

## పదోన్నతుల కోసం ఆపరేటర్లకు ఇంటర్వ్యూలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 బేస్‌వర్క్‌షాప్ నందు శుక్రవారం కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఈపీ ఆపరేటర్లకు సీగ్రేడు పదోన్నతి కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లందు ఏరియాల్లో పనిచేస్తున్న 2 సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసి పదోన్నతి కోసం ధరఖాస్తు చేసుకున్న డీగ్రేడ్ ఈపీ ఆపరేటర్లకు మౌళిక, ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహించి, ఇంటర్వ్యూల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి పదోన్నతులు కల్పిస్తూ ఖాళీల అవకాశాన్ని బట్టి సీగ్రేడు ఈపీఆపరేటర్లుగా నియమించడం జరిగిందని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్, ప్రాజెక్టు ఇంజనీరు వీరభద్రుడు, ఎస్ఈ సుదర్శన్‌రెడ్డి, ఎస్.ప్రవీణ్‌కుమార్, కృష్ణ, సీహెచ్.వెంకటేశ్వర్లు, సింగు శ్రీనివాస్, పాల్గొన్నారు.

# నిబంధనలను పాటించని ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి**

**డా.వెంకటరమణ**

*నర్సంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



నర్సంపేట ఐఎంఏ హాల్‌లో నిర్వహించిన డివిజన్ స్థాయి పిసిపిఎన్‌డిటి యాక్ట్, క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ ఆక్ట్ సమావేశమునకు చైర్మన్ హోదాలో హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.వెంకటరమణ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రైవేటు హాస్పిటల్స్, క్లినిక్కులు, పోలీక్లినిక్కులు నడిపే వారు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని కోరారు. సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాల. నర్సంపేట డివిజన్లోని అన్ని క్లినిక్కులు, పోలిక్లినిక్కులు, ల్యాబులు హాస్పిటల్స్, వెన్నెస్ సెంటర్లు, ఫిజియోథెరఫీ సెంటర్లు కంటి దావఖానలు క్లినిక్కులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, అలాగే ఆయుర్వేద, యునాని, హోమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని దావకానాలు, క్లినిక్కులు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో పెనలిటీ వేసి సీజ్ చేయటము జరుగునని తెలిపినారు. అటువంటి క్లినిక్కులు, ఆసుపత్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా మానవీయ దృక్పథంలో వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే. వెంకటరమణ, ఏసీపీ కిరణ్‌కుమార్, సూపరింటెండెంట్స్ డా. కిషన్, డిప్యూటి డిఎంహెచ్‌వో డా.ప్రకాష్, ప్రోగ్రాం అధికారిని డా.పద్మశ్రీ, ఐఎంఏ ప్రెసిడెంట్ డా.జయుడు, సెక్రటరీ డా.భారతి, ప్రభుత్వ ప్రైవేటు దావకానల డాక్టర్లు డిప్యూటి డెమో అనిల్‌కుమార్, ఎస్‌వో విజయలక్ష్మి, సిడిపివో శ్రీదేవి, ఐసిడిఎస్ వైద్య శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## మాధవనగర్ కాలనీలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

*చెన్నారావుపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనీలో దేవి నవరాత్రి(దుర్గమ్మ) ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రూపిక శ్రావణ్‌కుమార్ మట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే దేవినవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది ఐదవ సారి నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. దుర్గామాత ఆశీస్సులు అందిరికి ఎల్లప్పుడు ఉండాలని ఆడపడుచులు అందరు బతుకమ్మ సంబరాలు సంతోషంగా చేసుకోవాలని, రాభోయే విజయదశమికి ప్రజలు అందరు విజయాలు సాధించాలని కోరుకుంటున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలోన విగ్రహదాత జల్లె బాలకృష్ణ- రాజేశ్వరి దంపతులు సౌరపు సాంబరాజు, పోతరాజు రవి, వర్మ, సదిరం వినయ్, భాస్కర్, మంచాల జైరామ్, బాషపాక పున్నం, పోతరాజు దిలీప్, ప్రసన్న, కుమార్, హరినాథ్, వాసు, పృధ్విరాజ్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6న తెలంగాణ ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయండి

**-గుడిపూడి అరుణారామచందర్ టీజేఎస్ మహిళా కన్వీనర్**

*నర్సంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



ఈ నెల 6న తెలంగాణ ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయాలని టిజెఎసీ మహిళా కన్వీనర్ గుడిపూడి అరుణా రామచందర్ అన్నారు. నర్సంపేట పట్టణం యందు జరిగిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర సాధనలో పాల్గొన్న మహిళ ఉద్యమకారులు ఈ నెల 6వ తేదిన ఆదివారం రోజున ఉదయం 10గంటలకు జరుగు ఉద్యమకాల సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఉద్యమ సారథి ప్రొఫేసర్ కోదండరామ్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని కావున ఉద్యమకారులకు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుకే స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసాని పద్మ, గాదె శైలజ, రామగిరి మాధవి, మాటేటి రజిత, అకారపు సరోజ, కొక్కు అరుణ, షేక్ యాస్మిన్, పెద్దోజు అరుణ మూలకుంట్ల లలిత, నూకల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామాలయం పాలకవర్గం ప్రమాణ స్వీకారం

*నెక్కొండ, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



నెక్కొండ పట్టణ కేంద్రంలోని శ్రీరామాలయం పాలకవర్గం పదవీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీర్వాదంతో నెక్కొండ పట్టణంలోని శ్రీరామాలయం చైర్మన్‌గా కొమ్మారెడ్డ సుధాకర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలుగా గుంటుపల్లి ప్రభాకర్‌రావు, కొత్తకొండ గణేష్, రాపాక అనిల్, కొంగర హైమావతి-శ్రీనివాస్, ఆలయ అర్చకులు ఎక్స్ అఫిషియో మెంబర్ బూరుగుపల్లి విఎన్‌శాస్త్రీలతో కూడిన నూతన పాలకవర్గం ఆలయ ధర్మకర్తల మండలి చేత ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ ఆర్‌సమత పదవీ ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ముఖ్య అతిథులుగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

*నెక్కొండ, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన దంతాల యాకయ్య లత కూతురు శ్రీనిధి సారి ఫంక్షన్‌కి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల నాయకులు సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి,మాజీ వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్, దంతాల శ్యామ్ తదితరులు చిన్నారిని ఆశీర్వదించారు.

## ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వే పరిశీలన ఆర్డీవో

*దుగ్గొండి, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డిజిటల్ సర్వేను నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి శుక్రవారం పరిశీలించారు. మండలంలోని మదిరె మందపల్లి గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి స్థాయిలో వివరాలు సేకరణ చేయాలన్నారు. సర్వే బృందంకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డాక్టర్ అరుందతి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, ఎంపివో మోడెం శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

*నర్సంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించగా సెలవు దినాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఎలాంటి క్లాసులు నిర్వహించలేదని స్పష్టమైన ఆదేశాలు సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఆదేశారు జారీ చేస్తే దానికి భినంగా వరంగల్ జిల్లాలోని నర్సంపేట ప్రాంతంలో నెలకొంది. ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి యదావిధగా ప్రైవేటు పాఠశాలలు స్పెషల్ పేర్లతో క్లాసులు నిర్వహిస్తున్నారని సంబంధిత విద్యాశాఖ అధికారికి, మండల విద్యాశాఖ అధికారికి సమాచారం చేరవేసిన కనీసం స్పందించ లేదని విద్యాశాఖ అదికారులు ఇది కాదా ప్రైవేటు పాటశాలలకు తొత్తుగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారుల తీరు ఇట్టి విషయంపై సంబంధిత జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రభుత్వం నిబంధనలకు విరుద్దంగా నడుస్తున్న పాఠశాలల చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.



## నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపిస్తా: ఎంపిడివో

**-వార్త కథనానికి స్పందన**

*నర్సంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

మండలంలోని ముత్తోజిపేట గ్రామ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగంపై విచారణ చేయిస్తానని ఎంపిడివో శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం వార్త దిన పత్రికలో ముత్తోజిపేట జీపీలో రూపాయలు మూడు లక్షల దుర్వినియోగం అనే వార్త కథనానికి స్పందించిన ఎంపిడివో నిధుల దుర్వినియోగంపై విచారణ చేసేందుకు స్థానిక ఎంపివో రామ్మోహన్‌కు బాధ్యతలు అప్పచెప్పామని నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి పై అధికారులకు నివేదిక పంపిస్తామన్నారు.

## ట్రాక్టర్ బోల్తా తప్పిన ప్రమాదం

*చెన్నారావుపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

ట్రాక్టర్ బోల్తాపడగా ప్రమాదం తప్పిన సంఘటన మండలంలోని ఖాదర్‌పేట గ్రామ సమీపంలో శుక్రవారం నెలకొంది. గ్రామానికి చెందిన గోత్కుల ప్రభాకర్ ట్రాక్టర్ తోలుకుంటూ చెరువు కట్టమీద నుంచి వెళుతున్నాడని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి ట్రాక్టర్‌తో సహా చెరువు కట్ట క్రింద పిల్లాల్లో పడిపోయాడన్నారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రాణాపాయం తప్పిందన్నారు. కాగా ఈ మార్గంలో గొల్లపల్లి వరకు మూడు కిలో మీటర్ల మేర కంకర రోడ్డు ఉందన్నారు. ఈ రోడ్డుతో నిత్యం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు దెబ్బతిందన్నారు. నిత్యం వాహనాలు వెళ్లి వస్తుండటం వల్ల ప్రయాణం నరకప్రాయంగా మారిందన్నారు. అసంపూర్తి రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదంటున్నారు. ఇప్పటికైనా ఎలాంటి ప్రాణాపాయం జరగక ముందే అధికారులు కానీ ప్రజా ప్రతినిదులు మేల్కొని నివారణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# వర్గీకరణ చేపట్టిన అనంతరం నోటిఫికేషన్‌లు విడుదల చేయాలి

భూపాలపల్లి, అక్టోబర్04, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ చేపట్టిన అనంతరం వివిధ శాఖల ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి మాదిగ డిమాండ్ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల సమావేశం దోర్నాల రాజేంద్ర మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల పోరాట చరిత్ర కలిగినటువంటి 59 ఉపకులాలకు ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా సుప్రీంకోర్టును స్వాగతిస్తున్నామని, ఎస్సీ వర్గీకరణ కోసం సిఫార్సులు చేయటానికి కమిటిని వేసిన అనంతరం తన మాటను విస్మరించుకొని మాలలకు కొమ్ముకాస్తూ పలు నియామాల కోసం



నోటిఫికేషన్‌లు వేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. మాదిగ ఉపకులాలలకు అన్యాయం చేస్తూ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయగా ఈనెల 9న ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తామని ప్రకటించటం జరిగిందన్నారు. మాదిగలకు తియ్యటి మాటలు చెప్పి మాలల కోసం నోటిఫికేషన్‌లు జారీ చేసినందున ఈనెల 9న నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, అదే విధంగా ఈనెల 15న హైదరాబాద్‌లో నిరసన సభను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. సభను విజయవంతం చేయటం కోసం మండలాల వారిగా ఇంచార్జీలను నియమించినట్లు వెల్లడించారు. భూపాలపల్లి రూరల్, అర్బన్ ఇంచార్జీలుగా దోర్నాల రాజేందర్, అంతడుపుల సురేష్, నేర్పటి అశోక్, మంద కిరణ్, దోర్నాల భరత్, మంద తిరుపతి, మడిపెల్లి సుమన్, గణపురంకు బొల్లి బాబు, రేగొండకు నోముల శ్రీనివాస్, గోరికొత్తపల్లికి గాజుల బిక్షపతి, మొగుళ్లపల్లికి రేణుకుంట్ల రవి, మంచినీళ్ల వైకుంఠం, టేకుమట్లకు రాంచందర్, రేణిగుంట్ల శంకర్, చిట్యాలకు అంబాల చంద్రమౌళి, నోముల శ్రీనివాస్, కాటారం, మహాముత్తారంకు మారపాక లచ్చయ్య, మంతెన చిరంజీవి, పుల్యాల రాజయ్య, మల్హర్‌కు కేసరపు నరేష్, మహాదేవ్‌పూర్‌కు తూర్పేర్ల దుర్గయ్య, బెల్లంపల్లి సురేష్, అయిళ్ల సమ్మయ్య, పలిమెలకు పత్తి మల్లేష్, జిల్లాల నాగరాజులను నియమించినట్లు ప్రకటించారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## రీజనల్ స్థాయి పోటీలను ప్రారంభించిన జీఎం

భూపాలపల్లి, అక్టోబర్04, ప్రభాతవార్త



సింగరేణి రీజనల్ స్థాయి కబడ్డీ, బాల్‌బాడ్‌మింటన్ పోటీలను శుక్రవారం భూపాలపల్లి పట్టణంలో సింగరేణి జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ ప్రారంభించారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంకు పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి అధ్యక్షత వహించగా జీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. యూనియన్ నాయకులు మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావన్‌కుమార్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కో ఆర్డినేటర్ తిరుమల్, కబడ్డీ కెప్టెన్ గణేష్, బాల్‌బాడ్మింటన్ కెప్టెన్ సురిమిళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఈనెల 22న ఛలో బాటసింగారం

భూపాలపల్లి, అక్టోబర్04, ప్రభాతవార్త



ఈనెల 22న ఛలో బాట సింగారం కార్యక్రమంను చేపట్టినందున, నాయి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజెల్లి వెంకన్న పిలుపు ఇచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు విద్యా, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పోరేషన్ ద్వారా నాయి బ్రాహ్మణుల ఆత్మభవన నిర్మాణం కోసం సర్వేనెంబర్ 57/2లో రెండు ఎకరాల స్థలంను రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలో కేటాయించటం జరిగిందన్నారు. ఇట్టి స్థలంకు బీసీ సంక్షేమ శాఖ నిధులను సైతం కేటాయించిందని, అట్టి భూమి కబ్జా చేసేందుకు కొంత మంది ప్రయత్నాలు చేస్తున్నందున కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అట్టి భూమిలో భవన నిర్మాణం కోసం గత ఏడాది ఆగస్టు 10న భూమి పూజ సైతం చేయటం జరిగిందని, అట్టి స్థలం కుల సంఘంకు వారి కుటుంబాలకు అనువైనదిగా ఉందని, స్థలం పరిరక్షణ కోసం రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులు కలిసి కట్టుగా వచ్చి ఉద్యమించాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 22న ఛలో బాటసింగారం కార్యక్రమంను చేపట్టినందున అధిక సంఖ్యలో హాజరు కావాలని గజెల్లి వెంకన్న కోరారు. బాటసింగారంలోని స్థలంను పరిశీలన చేసి భవన నిర్మాణంకు పూనుకోవటం కోసం ముందుకు సాగుదామని ఆయన కోరారు.

## ఘనంగా జిల్లా ప్రధాన ఆసుపత్రిలో బతుకమ్మ వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న మహిళ ఉద్యోగులు, సిబ్బంది

భూపాలపల్లి, అక్టోబర్04, ప్రభాతవార్త

బతుకమ్మ పండుగ వేడుకలను జిల్లా ప్రధాన ఆసుపత్రిలో శుక్రవారం సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మహిళా ఉద్యోగులు, సిబ్బంది బతుకమ్మలను పేర్చి సాంప్రదాయబద్దంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలో రంగురంగుల బతుకమ్మలతో సందడి చేస్తూ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈసందర్భంగా సిబ్బందికి సూపరెండెంట్ గాజులను బహుకరించారు. అనంతరం సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



## కబ్జాకోరుల చెర నుండి ప్రభుత్వ భూములను కాపాడి పేదలకు పెంచాలి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

### -సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:



బడాబాబులు, కబ్జాకోరుల మధ్య అన్యాక్రాంతమైన, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను పేద ప్రజల ఇండ్ల స్థలాలను ఇవ్వాలని, అదేవిధంగా కబ్జాకోరులపై వారికి సహకరించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్రె బిక్షపతి మాట్లాడుతూ హనుమకొండలోని హంటర్‌రోడ్ సైన్స్ సెంటర్ ప్రాంతంలోని సర్వే నెంబర్ 964, 966లో ఉన్న 49 ఎకరాల ప్రభుత్వ భూమిలో 10 ఎకరాలకు పైగా కబ్జాకోరులు అన్యాక్రాంతం చేశారని, బడా నేతల కనుసన్నల్లోనే ఈ భూమి కబ్జాకు గురై నిర్మాణాలు చేపట్టడం జరిగిందని సంబంధిత రెవెన్యూ, మున్సిపాలిటీ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఈ భూకబ్జాలు జరిపి నిర్మాణాలు జరిగాయని కలెక్టర్‌కు తెలిపారు. అన్యాక్రాంతమైన భూమిలో నిర్మాణాలు చేసినటువంటి భూమితో పాటు మిగులు ఖాళీగా ఉన్న సుమారుగా 49 ఎకరాల భూమిని ఇండ్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా పంచి ఇవ్వాలని, అదేవిధంగా కబ్జా కోరులపై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి అట్టి భూమిని గుర్తించి అన్యాక్రాంతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు నద్దునూరి అశోక్, స్టాలిన్, హనుమకొండ మండల కార్యదర్శి ఏశబోయిన శ్రీనివాస్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, సిపిఐ జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, కొట్టె వెంకటేష్, మాలోతు శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ది పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

భూపాలపల్లి, అక్టోబర్04, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డులలో శుక్రవారం అభివృద్ది పనులకు ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 14,17,23,25,29 వార్డులు జంగేడు, సుభాష్‌కాలనీ, రాజీవ్‌నగర్, కారల్‌మార్క్స్ కాలనీలలో టీయూఎఫ్‌ఐడిసి నిధులతో రూ. 139 లక్షలతో ఫేజ్ 4 కింద విడుదలైన పనులను శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజక వర్గ అభివృద్ది కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. గుత్తేదారు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కమీషనర్ టి రాజేశ్వర్, వార్డు కౌన్సిలర్లు సిరుప అనిల్, మేకల రజితమల్లేష్, ముంజాల రవీందర్, ముంజంపల్లి మురళీధర్, ధార పూలమ్మ, కాంగ్రేస్ నాయకులు చల్లూరి మదు, పిప్పాల రాజేందర్, బుర్ర కోంరయ్య, ఆకుల మహేందర్, నాగుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్‌ల పట్టివేత..

మల్హర్‌రావు, అక్టోబర్ 4, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల మానేరు నుండి భూపాలపల్లి పట్టణానికి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్‌లను కిషన్‌రావు పల్లి అటవీ ప్రాంతంలో పట్టుకొని సీజ్ చేసినట్లు కొయ్యూర్ ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ..సీజ్ చేసిన మూడు ట్రాక్టర్‌లను కొయ్యూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి కాసీంపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్సై నరేష్ హెచ్చరించారు.

# గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం

మహబూబాబాద్,అక్టోబర్4,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారిచే వ్యవసాయ కళాశాల వరంగల్, కృషి విజ్ఞానకేంద్రం మల్యాల వారు సంయుక్తగా శుక్రవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో రైతువేదికలో శుక్రవారం గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం 2024-25కు సంబందించి వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం రూపొందించారు. గ్రామానికి సంబందించిన సామాజిక మ్యాపులు, వెన్ దయాగ్రామ్, మ్యాట్రిక్స్ ర్యాంకింగ్స్, సీజనల్ క్యాలెండర్, కాలక్రమం, టైం లైన్ను రైతువేదికలో గీసి రైతులకు వివరించారు. కెవికె మల్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ మాలతి, డాక్టర్ కిషోర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సంతోష్కుమార్, అర్చన, స్వాతి, ఎఈవో రంజిత్కుమార్, రైతులు వెంకటొరెడ్డి, మల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.





మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## వరిపంటకు సోకే తెగుళ్ళ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

గార్ల, అక్టోబర్4 (ప్రభాతవార్త):



వరిపంట చిరు పొట్టదశలో అగ్గితెగుళ్ళు, బ్యాక్టిరియా ఆకుఎండుతెగ్గు సోకే ప్రమాదం ఉంటుందని అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిధి సత్యనారాయణపురం గ్రామంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి ఆయన వరిపంటను క్షేత్రసాయిలో సందర్శించి తెగుళ్ళ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏఓ మాట్లాడుతు వరిపంటలో అగ్గి, బ్యాక్టిరియా ఆకుఎండు తెగుళ్ళు కనిపిస్తున్నాయని అన్నారు. తెగుళ్ళు కనిపిస్తున్నప్పుడు నత్రజని ఎరువుల వాడకం తగ్గించాలని పెర్కొన్నారు. అగ్గితెగుళ్ళ నివారణకు ప్యూజీయన్ 2మి.లీ లీటరు నీటికి ట్రెసైక్లోజోలు, ప్రొపైకోనాజోల్ మిశ్రమం మందు 1మి.లీ లీటరు నీటిలో కలిపి పిచకారి చేయాలన్నారు. బ్యాక్టిరియా ఆకుఎండు తెగుళు నివారణకు హేగ్జాకొనాజోలు 1.5మి.లీకు పాన్లంలోమైసిన్ను కలిపి పిచకారి చేయాలని, దోమ నివారణకు అన్ఫిట్, సువాన్లను కలిపి వాడాలని, పొట్టదశలో యూరియా 25కేజీలు, పోటాష్ 15కేజీలు వేయాలని ఆయన రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో మండల విస్తరణ అధికారులు కిరణ్, మేఘన, పూజిత, రైతులు, తదితరులున్నారు.

## మెగా జాబ్మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, అక్టోబర్4 (ప్రభాతవార్త):

మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్కేకన్ ఆద్వర్యంలో ఈనెల 8వతేదిన పోలీస్శాఖ వారు మహబూబాబాద్ పట్టణంలో పాల్గొనున్న కంపెనీలతో నిర్వహించనున్న మెగా జాబ్మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై జీనత్కుమార్ కోరారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు మండలంలోని ప్రజలకు, యువత, నిరుద్యోగులకు అవగాహన కోసం మెగాజాబ్మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఆటోలో ప్రచారం నిర్వహించారు. 40కిపైగా కంపెనీలు పాల్గొంటాయని, విద్యార్హత, నైపుణ్యం, ప్రతిభ ఆధారంగా తగిన వేతనంతో 2000కు పైగా ఉద్యోగ అవకాశాలు కంపెనీల ద్వారా పొందేఅవకాశం ఉందని ఎస్సై పెర్కొన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిప్లొమా, ఐటిఐ, డిగ్రీ, ఎంబిఏ, ఎంసిఏ, బిటెక్, ఫార్మసీ తదితర అర్హతలు ఆధారంగా తగిన వేతనంతో ఆయా కంపెనీలలో ఉద్యోగాలు, పొందే అవకాశం ఉందని మండలంలోని ఏజన్సి యువతతో పాటు ప్రతిఒక్కరు ఈబంగారు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆసక్తి గల నిరుద్యోగ యువత గార్ల, బయ్యారం పోలీస్స్టేషన్ల నందు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న వారికి ప్రయాణం సౌకర్యం కల్పించనున్నట్లు ఎస్సై పెర్కొన్నారు.



## ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చెయ్యాలి

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే రెండు లక్షల రుణమాఫీ చెయ్యాలని డిమాండ్ చేశారు. వాన కాలం సీజన్ చివరి దశ చేరిన రైతు భరోసా రాక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. రైతు ప్రభుత్వం రైతు క్షేమం కోరే ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతుందని, వెంటనే ప్రభుత్వం స్పందించి రైతుబంధు విడుదల చేయాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ.. రుణమాఫీ కాక రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పంటలకు తెగులు సోకి రైతులకు పెట్టుబడి లేక రైతులు ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పు తీసుకొని ఇబ్బందులకుగురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 20 లక్షల రైతులకు ఏలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ఈ సందర్భంగా అన్నారు.

## ప్రధాన కూడళ్లలో రాజకీయ నాయకుల విగ్రహాలు పెట్టొద్దు

**- దళితసంఘాల నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :



మణుగూరు ఆర్అండ్బీ రోడ్డు ప్రధాన కూడళ్లలో రాజకీయనాయకుల విగ్రహాలు పెట్టవద్దని విగ్రహాలు ఏర్పాటుచేయాలనే ఆలోచనను విరమించుకోవాలని దళితసంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన దళితసంఘాల ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మణుగూరు పోలీస్స్టేషన్ సమీపంలో కొందరు రాజకీయపార్టీల ప్రముఖులు వారి నాయకుల విగ్రహాలు పెట్టేందుకు ఏర్పాట్లుచేస్తున్నారని, ఇప్పటికే ఈ విషయం దళితసంఘాల దృష్టికి వచ్చిందన్నారు. ఒక పార్టీ విగ్రహంతో మొదలైతే అనేక పార్టీల వారు విగ్రహాలు ఏర్పాటుచేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఇప్పటికే ప్రధాన కూడలిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని రాష్ట్రప్రభుత్వం అధికారహోదాలో ఏర్పాటుచేయడం జరిగిందని, అక్కడ ఆయనకు ధీటుగా మరో విగ్రహాన్ని ఏర్పాటుచేసేందుకు ప్రయత్నిస్తే దళితసంఘాల ఆధ్వర్యంలో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. రాజకీయపార్టీల నాయకులు వారి పార్టీల నాయకుల విగ్రహాలు పెట్టే ఆలోచన మానుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మాదిగజేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఈసంపల్లి కృష్ణ, దళితసంఘం సీనియర్ నాయకులు గద్దల రామకృష్ణ, ప్రచార కార్యదర్శి వల్లెపోగు వెంకటేశ్వర్లు, మాలమహానాడు జిల్లా నాయకులు కాల్వ సంసోన్, మేకల భాస్కర్, బోయిళ్ల నర్సింహారావు, చుంచు రామ్మూర్తి, గద్దల చైతన్య, బంజార నాయకులు భూక్యా చందూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-సబ్యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్4,(ప్రభాతవార్త):



ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సబ్యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని రెడ్డిబజార్, పులిగోపాల్రెడ్డి నగర్ నందు నిర్వహించిన డ్రైడే ఫ్రైడేను, మెడికల్ క్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు చుట్టుప్రక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీటినిల్వ ఉన్న డ్రైనేజీలో టిమోపాస్, బ్లీచింగ్ వేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి నితిన్, ఏఎన్ఎం లలిత, ఆశలు ఉపేంద్ర, రమ, లక్ష్మి ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు

కురవి,అక్టోబర్4,(ప్రభాతవార్త):



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారికి రెండవ రోజు శుక్రవారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు అమ్మవారు బ్రహ్మచారిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దుర్గాసుక్త, సుక్తాభిషేకాలు, లలితా సహస్రనామ, కుంకుమార్చన, అష్టోత్తరాలు, నీరాజనా మంత్ర పుష్పములు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పెనుగొండ అనిల్కుమార్, రమేష్, అభిలాష్, విజయ్, శివుడు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీగాయత్రిదేవిగా భక్తులకు దర్శన మిచ్చిన శ్రీదుర్గాదేవి

గార్ల, అక్టోబర్4 (ప్రభాతవార్త):



శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా 2వ రోజైనా శుక్రవారం అశ్వీయుజ శుద్ద విదియ అమ్మవారు భక్తులకు శ్రీగాయత్రిదేవి అవతారంలో దర్శనమిచ్చారు. మండలంలో మద్రిగూడెం, తదితర గ్రామాలలో, మండలకేంద్రంలోని శివాలయం వీధిలోని ఏవిఆర్ ఫంక్షన్హాల్ వద్ద, శ్రీరామలింగేశ్వర స్వామి శివాలయం ఆవరణం, సమతహైస్కూల్ ఆవరణంలో మొదటి రోజు గురువారం శ్రీదుర్గాదేవి అమ్మవారి విగ్రహాలకు అమ్మవారి మాలధారణ స్వాములు, వేదపండితులు వల్లా శ్రీరామశాస్త్రీ, కాండూరి లక్ష్మీనారాయణ చారీలు, నంగునూరి ప్రవీణ్కుమార్ శర్మ, తదితర వేదపండితులు ఆయా మండపాల వద్ద అమ్మవారి విగ్రహాలను పూలమాలలతో ఘనంగా అలంకరించి, కలశస్థాపన, గణపతిపూజ, పుణ్యాహవాచనం, అఖండజ్యోతి, మండపారాధన, దీక్షాకంకణాదారణ, అష్టోత్తర, సహస్రనామార్చనతో అమ్మవారు శ్రీబాల త్రిపుర సుందరీదేవిగా దర్శనంతో దేవి నవరాత్రులు ప్రారంభమైనాయి. శుక్రవారం వేదపండితులు భవాని మాలధారణ దారులు, భక్తులు చేత అష్టోత్తర సహస్రనామర్చన, అభిషేకాలు, నిష్టగా భక్తి శ్రద్దలతో ప్రత్యేకపూజలు నిర్వహించడం జరిగింది. సాయంత్రం అమ్మవారికి అభిషేకాలు, లలిత సహస్రనామార్చన కుంకుమార్చన తదితర పూజలతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయా మండపాల కమిటిసభ్యులు, అమ్మవారి మాలధారణ స్వాములు, భక్తులు, మహిళలు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం : సిపిఎం

నెల్లికుదురు, అక్టోబర్ 4, ప్రభాతవార్త



కేంద్రరాష్ట్రప్రభుత్వాలు ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందాయని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మండలంలోని మునిగలవీడు గ్రామంలో గ్రామ పార్టీశాఖ విస్తృత సమావేశాన్ని పార్టీ సీనియర్ నాయకులు బత్తిని సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించగా, సమావేశంలో మొదటగా సిపిఎం పార్టీ అగ్రనేత సీతారాం ఏచూరి,బుద్దాదేవ్ బాట్టాచార్యతోపాటు అమరులకు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సిపిఎం పార్టీని గ్రామస్థాయి నుండి దేశస్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగానే సమావేశాలను నిర్వహిస్తున్నామని,ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకుపొయ్యేందుకు సిపిఎం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు,పార్టీ జిల్లా నాయకులు గునిగంటి రాజన్న,సీనియర్ నాయకులు ఈసంపెల్లి సైదులు,మంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నరేష్‌రెడ్డి మృతి నియోజక వర్గానికి తీరనిలోటు

నర్సింహులపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త

కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు నరేష్‌రెడ్డి మృతి డోర్నకల్ నియోకవర్గానికి తీరనిలోటని పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ మెరుగు సత్యనారాయణ గౌడ్ అన్నారు.ఆదివారం మండలంలోని ముంగిమడుగు గ్రామంలో ఆయన మాట్లాడుతూ... డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రేస్‌పాట్టికి పెద్దదిక్కుగా,సబ్బండ వర్గాల ప్రజల కష్టసుఖాల్లో తానున్నాంటూ ఆదుకునే మహానేత ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్న ప్రజా నేత నరేష్‌రెడ్డి అని కొనియాడారు.

## రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

నర్సింహులపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త



రైతులను రాజుగా తయారు చేయడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డా.రామచందర్‌నాయక్,ఎంపి బలరాం నాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని పెద్దనాగారం స్టేజి సర్పంచ్ కాంగ్రేస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి గత పది రోజులుగా వైరల్‌ఫీవర్‌కు గురై తీవ్ర ఇబ్బందులు పడ్తుండటంతో ఆయనను పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ....కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తూచ తప్పక అమలు చేస్తుందన్నారు.ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు.త్వరలో రూ.2లక్షలు అపైనా కూడ రైతులకు మాఫీ చేయనున్నందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీవారు చేస్తున్న అబద్దపు మాటలను ప్రజలు నమ్మెద్దన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాజశేఖర్,నాయకులు రామకృష్ణ,సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవి నవరాత్రులు

ఇనుగుర్తి,అక్టోబర్ 4, ప్రభాతవార్త

కులమతాలకు అతీతంగా ఓ ముస్లీం పెద్ద తన స్వంత ఖర్చులతో దుర్గాదేవ నవరాత్రులు మండల కేంద్రంలో నిర్వహించడం విశేషం.వివరాల్లోకి వెళితే...మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో దుర్గాదేవి నవరాత్రులు అట్టహాసంగా గురువారం ప్రారంభమయ్యాయి,నిర్వహణ బాధ్యతను ముస్లీం వ్యాపారవేత్త ఎస్‌ఎం హుస్సెన్ నిర్వహిస్తుండటంతో పలువురు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఒద్దిరాజు పెద్ద వెంకన్న,వనజపల్లి శ్రీధర్,నాల్లం రఘువీర్,గంజి యాకుబ్‌రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలును ఎమ్మెల్యే పరామర్శా

నెల్లికుదురు,అక్టోబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని నల్లగుట్ట తండాకు చెందిన కాంగ్రేస్ పార్టీ మండల ఎస్టీసెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీను తల్లి అచ్చి గత కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యలతో బాదపడ్తుంటే స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ స్థానిక కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పరామర్శించి,వైద్యపరంగా పలు విషయాలు తెలుసుకుని ఆమెకు ధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్‌రెడ్డి,కాసం లక్ష్మారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ,మాజీ వైస్ ఎంపిపి వెంకటేష్,మాజీ మండల యూత్ అధ్యక్షులు గోగుల అశోక్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డి కోలుకోవాలని పూజలు

తొర్రూరు,అక్టోబర్ 04,ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ కా ం గ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు సోమ రాజశేఖర్ సుంచు సంతోష్ ఆధ్వర్యంలో కా ంగ్రెస్ పార్ట నాయకులు శుక్రవారం అన్నారం రోడ్డులోని భద్రకాళి దేవాలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఝాన్సీ రెడ్డి ప్రమాదవశాత్తు కాలుకు ప్యాక్చర్ కావడంతో హైదరాబాదులో చికిత్స పొందుతుందని,ఝాన్సీ రెడ్డి తొందరగా కోలుకొని ప్రజాసేవలో పాల్గొనాలని ఆ భగవంతున్ని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ పార్ట నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి,నాయకులు కందాడి అచ్చిరెడ్డి,తాళ్ల పెల్లి బిక్షం గౌడ్,దొంగరి శంకర్,చిదిరాల రవి జిలుకర సురేందర్,జంజిరాల మనోహర్,ముద్దసాని సురేష్,జలగం వెంకన్న,గంజి నరసింహులు,వెలుగు మహేశ్వరి,అనిత,రాణజ,యశోద తదితరులు పాల్గొన్నారు.

## మృతుని భార్యకు రెండు లక్షల ప్రమాద బీమా అందించిన సంఘం అధ్యక్షులు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని దామెర గ్రామంలో మృతుని భార్యకు రెండు లక్షల ప్రమాద భీమ రైతు సంఘం సభ్యులు అందించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు దేవాకారి కిష్టయ్య ప్రమాద భిమ చెక్ క్లెయిమ్ నామినికి అందిస్తూ మాట్లాడారు. పురుషుల పొదుపు సంఘం దామెర సంఘంలో సభ్యుడిగా కొనసాగుతూ ప్రమాదంలో మరణించిన సాతూరి రాజేందర్ నామినికి ప్రమాద బీమా క్లెయిమ్ రూ.2,00,000 చెక్‌ను సమితి సంఘ అధ్యక్షులు బరీదుల రాజిరెడ్డి, డైరెక్టర్ల ఆధ్వర్యంలో అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు దేవకారి కిష్టయ్యతోపాటు సంఘ అధ్యక్షులు బరీదుల రాజిరెడ్డి, సంఘ ఘణకులు గొర్రె అశోక్, సంఘం పాలకవర్గం పాల్గొన్నారు.




## అంజనేయస్వామి దేవాలయంలో పాలకవర్గం ఎన్నిక

నెక్కొండ, అక్టోబర్ 4, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీఅంజనేయస్వామి దేవాలయం(బొడ్రాయి) పాలకవర్గం ప్రదవీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీర్వాదంతో నెక్కొడ పట్టణంలోని శ్రీఅంజనేయస్వామి దేవాలయం (బొడ్రాయి) చైర్మన్‌గా బెజ్జంకి వెంకటేశ్వర్లు, ఆలయ ధర్మకర్తలుగా సోమ సత్తిరెడ్డి, దేవనబోయిన వీరస్వామి, కక్కెర్ల శ్రీనివాస్, కొలకనూరి యాకలక్ష్మి, శంకర్, ఆలయ అర్చకులు, ఎక్స్‌ఆఫిషియో మెంబర్ బూరుగుపల్లి భవిశాస్త్రిలతో కూడిన నూతన పాలకవర్గం ఆలయ ధర్మకర్తల మండలి చేత ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ఆర్.సమత పదవీ స్వీకారోత్సవం చేపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ మా నియమకానికి కృషి చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగంలో భాగమే పదవి విరమణ

హసన్ పర్తి, అక్టోబర్ 4, ప్రభాతవార్త:



ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగంలో చేరడంతోనే తన పదవీ విరమణ తేదీ ఖరారై ఉంటుందని హసన్ పర్తి టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మాటేటి రవీందర్ పేర్కొన్నాడు. హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన వేల్పుల ఒదేలు ఉపాధ్యాయుడిగా సేవలు అందించి, పదవీ విరమణ పొందడంతో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, వృత్తిలో ఉన్న ప్రతి ఉపాధ్యాయుడు చిత్తశుద్ధితో, నవ సమాజ నిర్మాణానికి సన్మార్గంలో పునాదులు వేయాలని ఆయన సూచించారు. టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడైన వల్లాల సదానందం గౌడ్ అధ్యక్షతన ఇటీవల అవార్డులు పొందిన శీలం రాజేశ్వరి, ఆర్.కిరణ్ కుమార్‌లతో పాటు ప్రమోషన్స్ పొందిన శీలం పార్థసారధి, చిదారాల రఘువీర్, ఏ.సుదర్శన్‌లను శాలువాలతో సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు. అసోసియేషన్ 19వ వార్షికోత్సవం సందర్భంగా నూతన కమిటీని సైతం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మాటేటి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా గుడికందుల సురేష్‌లను తిరిగి ఎన్నుకున్నారు. అనంతరం పూర్తి కమిటీని నియమించుకోవడం జరిగింది.

## బహుజన బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరణ

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో బహుజన బతుకమ్మ పోస్టర్ జాక్ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి హాజరై నాయకులచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క ఆధ్వర్యంలో బహుజన బతుకమ్మ కార్యక్రమం ఈనెల 7న హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు ముఖ్యఅతిధిగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరవుతున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ కోఆప్షన్ సభ్యులు అక్తర్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శనిగర వెంకటేష్, శీలం అనిల్ కుమార్, డాక్టర్ రమేష్‌బాబు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# పంచాయతి నిధుల వ్యయంపై విచారణ జరపాలి



గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని అయోధ్యాపురం గ్రామపంచాయతి నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని ఆ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌నాయకులు కోరారు. ఈమేరకు శుక్రవారం మండల పంచాయతి అధికారికి మెమోరాండం అందజేసారు. ఈనెల 2న గాంధీజయంతి సంద ర్భంగా నిర్వహించిన గ్రామసభలో పలు విషయాలపై చర్చించిన అనంతరం గ్రామపంచాయతి నిధుల వినియోగానికి సంబంధించి పంచా యతి కార్యదర్శిని వివరాలు కోరడం జరిగిందని, కార్యదర్శి గ్రామసభలో అందజేసిన వివరాల ప్రకారం చేయని పనులకు కూడా ఎంబి రికార్డులు చేయించారని, వాటిని కార్యాలయానికి అందజేయకుండా తమ వద్దనే ఉంచుకుంటున్నారని వెల్లడించారని వారు తమ మెమోరాండంలో పేర్కొన్నారు. కొన్ని పనులకు రెండు సార్లు బిల్లులు విడిపించుకున్నట్లు పంచాయతి కార్యదర్శి తెలిపాడని పేర్కొన్నారు. ఈనెల 2న జరిగిన సభకు ప్రత్యేకాధికారి హాజరు కాకపోవడంతో గ్రామసభను తిరిగి ఈనెల 7కు వాయిదా వేసారని, ఈలోగా నిధుల వినియోగంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో అధికారులను కోరారు. ఇప్పటికే రికార్డయి ఉన్న ఎంబిలకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు నిలిపివేయాలని కోరారు. ఎంపిఓకు వినతిపత్రం ఇచ్చిన వారిలో మొగిలగాని ప్రభాకర్, మాదాసి రమేష్, పూజారి శంకర్, భీమగాని శ్రీనివాస్, ముత్యం సురేష్‌లు ఉన్నారు.

# గాయత్రీమాతగా పూజలందుకున్న అమ్మవారు



గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు దుర్గామాత గాయత్రిదేవి రూపంలో భక్తుల పూజలందుకుంది. దసరా పండుగ నేపథ్యంలో ఈనెల 3 నుండి దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కాగా రెండవరోజు శుక్రవారం అమ్మవారిని గాయత్రి మాత రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సనాతన శివాలయంలో ఏకశిలపై విగ్రహాల రూపంలో ఉన్న పార్వతి పరమేశ్వరులకు శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మవారిని రెండవరోజు అవతారానికి అనుకూలంగా అలంకరించి పసుపు కుంకుమలతో అర్చన చేసారు. ఇదిలా ఉండగా పట్టణంలోని షిరిడిసాయిబాబా మందిరంలో, ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన వేదిక వద్ద దుర్గామాతకు గాయత్రి మాతగా పూజలు నిర్వహించారు. అదేవిధంగా అయోధ్యాపురం, పొనుగోడు, తీగలవేణి గ్రామాల్లో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల మండపాల వద్ద అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు.

# అటవీభూముల్లో చెట్ల నరికివేత



గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని వెంగంపేట శివారులోని జాతీయ రహదారి వెంట ఉన్న అటవీభూముల్లో మళ్లీ గుర్తుతెలియని వ్యక్తులు చెట్లను నరికివేసిన సంఘటన శుక్రవారం వెలుగుచూసింది. నాలుగు మాసాల క్రితం కూడా ఇదే స్థలంలో చెట్లను నరికివేసిన సంఘటన వివాదాస్పదం కాగా వెంగంపేట గ్రామస్తులు ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకించారు. పోడు భూమి పేరుతో కొంతమంది ఈ చర్యలకు పాల్పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ స్థలంలో అడవి నరకకుండా నలభై సంవత్సరాలుగా తాము కాపాడుతూ అటవీ అధికారులకు సహకరిస్తూ వస్తున్నామని వెంగంపేట గ్రామస్తులు తెలిపారు. అటవీశాఖ, గ్రామస్తుల అభ్యంతరం మేరకు ఈ వ్యవహారం కొద్దిరోజులుగా సద్దుమణిగిపోగా మళ్లీ గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చెట్లను నరికేసారు. దీనిని గుర్తించిన గ్రామస్తులు అటవీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు చెట్టు నరికివేసిన ప్రాంతాన్ని పరిశీలించి పంచనామా చేసినట్లు తెలిసింది. పొరక తువ్వలతో పాటు ఎదుగుదలలో ఉన్న పలు చెట్లను నరికివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అటవీ అధికారులు ఈ భూమిని రక్షించే దిశంగా చట్టపరంగా చర్యలు చేపట్టాలని, నరికివేతకు పాల్పడ్డవారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# నిర్లక్ష్యపు నీడలో కేసముద్రం హైస్కూల్ !

## ప్రహరీ కూలి ప్రాంగణమంతా అస్తవ్యస్తం

## మరుగుదొడ్లు లేక విద్యార్థుల అవస్థలు

## ఎమ్మెల్యే, మంత్రి ఆదేశాలు బేఖాతర్

కేసముద్రం, అక్టోబర్ 4, ప్రభాతవార్త





కేసముద్రం స్టేషన్ జెడ్పీ హైస్కూల్‌లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ హైస్కూల్‌లో ఎంతో మంది విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించినవారున్నారు. ఇలాంటి పాఠశాలలో మంచినీటి సమస్య ఇబ్బంది పెడుతున్నదని, ప్రహరీగోడ లేక సమస్యలు ఏర్పడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితులపై ఎన్నిమార్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్నా ఎలాంటి ఫలితం లేకుండా పోతున్నది. అవసరమైన మరమ్మతులు చేపట్టకపోవడం విచారకరం. ఎప్పుడు ఎవరికి చెప్పుకున్నా ఇదిగో చేస్తాం..అదిగో చేస్తాం అంటూ రోజులు దాటవేస్తున్నారు తప్ప పనులు జరగడం లేదని ఆరోపిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు స్కూల్ ఆవరణలో నీరు నిలవడంతో ఉన్న ప్రహరీగోడ కాస్తా నాని కూలిపోయింది. దీంతో పాఠశాలకు రక్షణ లేకుండా అయి ఆవరణలో పశువులు, పందులు, కుక్కలు సంచరిస్తూ ప్రాంగణాన్ని అపరిశుభ్రం చేస్తున్నాయి. గతంలో కూడా ఒకవైపు ప్రహరీగోడ కూలిపోవడంతో దానిని పునరుద్దరిస్తామని అధికారులు చెప్పినప్పటికీ ఇంకా ఆ పనులు జరగకపోవడంతో వర్షాలకు ఉన్న ప్రహరీగోడ కూడా పూర్తిగా కూలిపోవడంతో పాఠశాల ప్రాంగణం పరిస్థితి దారుణంగా తయారైంది. దీనికితోడు ప్రస్తుతం పాఠశాలకు సెలవులు కావడంతో మద్యం ప్రియులకు పాఠశాల ప్రాంగణం అడ్డాగా మారింది. తాగిన సీసాలను యథేచ్ఛగా ప్రాంగణంలో వదేసి వెళుతున్నారు. రాత్రి వేళల్లో అసాంఘీక కార్యక లాపాలకు కూడా ఇది అడ్డాగా మారిందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వర్షాల అనంతరం వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యేలు పాఠశాల పరిస్థితిని కూడా చూసారు. వెంటనే పునరుద్దరణ పనులు చేపట్టాలని వారు అధికారులను ఆదేశించినప్పటికీ ఆ దిశగా పనులు జరగలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ఈ హైస్కూల్‌లో నెలకొని ఉన్న ఈ సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు దృష్టి సారించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన దొనికెల సుగుణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా యూత్ కాంగ్రెస్‌నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు ఆమె కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామశాఖ పక్షాన రూ.6వేలు ఆర్థికసాయమందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, బత్తుల రామన్న, భూపతి శ్రీను, మేర్గు మధు, మహ్మదలీ, కారింగుల శ్రీను, హరికృష్ణ, కీర్యా తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌లో రజత పతకం

## కోరుకొండపల్లి వాసి జితేందర్‌రెడ్డి ప్రతిభ

కేసముద్రం, అక్టోబర్ 4, ప్రభాతవార్త



అంతరాజ్జతీయ బాడ్మింటన్ పోటీల్లో భారతదేశానికి రజత పతకం సాధించిన జట్టులో ప్రతిభ కనబరచిన మండలంలోని కోరుకొండపల్లి వాసి మూల జితేందర్‌రెడ్డిని ఆ గ్రామస్తులు అభినందిస్తున్నారు. గత నెల 27 నుండి సింగపూర్ వేదికగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు భారత దేశ జట్టులో కోరుకొండపల్లి గ్రామానికి చెందిన జితేందర్‌రెడ్డి కూడా ఉన్నారు. ఒకవైపు పోలీసు ఉన్నతాధికారిగా విధులు నిర్వహిస్తూ సమాజానికి అత్యుత్తమ సేవలు అందిస్తున్న జితేందర్‌రెడ్డి వృత్తి రీత్యా ఎన్నో అవార్డులు పొందాడని గ్రామస్తులు తెలిపారు. గ్రామ పునర్నిర్మాణంలో భాగస్వామి కావడమే కాకుండా గ్రామం పేరును క్రీడా రంగంలో అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడం పట్ల కోరుకొండపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విఓఎల వేతనాలు విడుదల చేయాలి

కేసముద్రం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న విఓఎల వేతనాలను వెంటనే విడుదల చేయాలని విఓఎల యూనియన్ మండల అధ్యక్షుడు భూక్య నెహ్రూ, ప్రధాన కార్యదర్శి రాధ విజ్ఞప్తి చేసారు. కేసముద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం వాటాగా ప్రతి నెల విఓఎలకు చెల్లించే రూ.5వేల వేతనాన్ని ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్ని మాసాల వరకు క్రమం తప్పకుండా అందజేసారని, అయితే గత జూన్ మాసం నుండి తమకు వేతనాల చెల్లింపు జరగడం లేదని వాపోయారు. వేతనాలు లేక ఈ దసరా పండుగకు పిల్లా పాపలతో ఆనందంగా గడపలేని పరిస్థితి ఉందని అన్నారు. సకాలంలో వేతనాలు రాకున్నా, పనిభారం ఎక్కువవుతున్నా ఎంతో సహనంతో విఓఎలు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. మంత్రి సీతక్క చొరవ చూపి తమ వేతన బకాయిలు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో అనసూయ, రమేష్, రజిత, సుశీల, బాషమియా, సునిత, లావణ్య, నిర్మల, స్వర్ణలత, రామ్మూర్తి, శిరీష పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయిలో ఉపాధిహామీలో

# జిల్లాకు మొదటిస్థానం

**నిత్యశ్రామికులు పారిశుధ్య కార్మికులు**

**పారిశుధ్యకార్మికులందరికీ ఇన్సూరెన్స్**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఉపాధిహామీ పనుల్లో రాష్ట్రస్థాయిలో జనగామ జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, ఇదే స్ఫూర్తిని మున్ముందు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. సెప్టెంబరు17నుంచి అక్టోబర్ 2వరకు నిర్వహించిన స్వచ్ఛతాహీ సేవా ముగింపు కార్యక్రమం శుక్రవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల్లో రాష్ట్రస్థాయిలో జనగామ జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, ఇదే స్ఫూర్తిని మున్ముందు కొనసాగించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులతో మల్టీపర్పస్ వర్కర్‌లకు ఇన్సూరెన్స్ ప్రక్రియను పూర్తిచేశామని, జిల్లాపంచాయతీ శాఖ ఆధ్వర్యంలో అక్టోబరు 2వరకు అన్ని మండలాలకు చెందిన 1200 మల్టీపర్పస్ వర్కర్‌లకు ఇన్సూరెన్స్ కల్పించామన్నారు. దీంతో రాష్ట్రస్థాయిలో మల్టీపర్పస్ వర్కర్లకు ఇన్సూరెన్స కల్పించడంలో మొదటిస్థానం సంపాదించామన్నారు. అలాగే స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపులను నిర్వహించామని, క్యాంపులో చూపెట్టుకున్న మల్టీపర్పస్ వర్కర్‌లు దాదాపు అందరూ ఆరోగ్యంగా ఉన్నారని, ఇలాగే ఎప్పుడూ ఆరోగ్యంపట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. క్యాంపులో విధులు నిర్వహించిన ఆశ వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు, ఏఎన్ఎంలను కలెక్టర్ ఈసందర్భంగా అభినందించారు. అదేవిధంగా స్త్రీనిధి రుణాల రికవరీకి సంబంధించి మూడుకోట్లు వసూలు చేశారని, మిగతా 13కోట్ల రికవరీ కూడా పూర్తి చేయాలన్నారు. తద్వారా మరిన్ని రుణాలు మహిళలకు అందచేయగలమని, రాష్ట్రవ్యాప్తంగా స్త్రీనిది రుణాల వసూలులో టాప్ పదవ స్థానంలో ఉన్నామని తెలిపారు. దీనికి సహకరించిన ఏపీఎంలు, సీసీలను కలెక్టర్ అభినందించారు. అదేవిధంగా వచ్చే మూడునెలల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసిన మండలాల రెవెన్యూ అధికారులను పంచాయతీ కార్యదర్శులను ఎంపికచేసి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. మహిళాశక్తి పథకంలో రాష్ట్రంలో మన జిల్లా టాప్ నాల్గవ స్థానంలో ఉన్నామని, ఇప్పటివరకు రుణాల రికవరీ ప్రక్రియలో 60శాతం పూర్తిచేశామని, త్వరలో వందశాతం పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని గ్రామాలను ఆరోగ్యవంతంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, జిల్లాకు మంచిపేరు తీసుకరావాలని కలెక్టర్ కోరారు. అనంతరం అదపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ గత పదిహేను రోజులుగా స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాల్లో భాగంగా పరిశుభ్రతకు సంబంధించిన 9200 వివిధ రకాల పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించామన్నారు. విద్యార్థులకు ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించామని తెలిపారు. అంతకుముందు ఉపయోగించి వృధాగా పారవేసే పదార్థాల నుంచి అందమైన ఉపయోగకరమైన విలువైన ఇంట్లో అలంకరణకు ఉపయోగించే వస్తువులుగా తీర్చిదిద్దినందుకు మొదటి బహుమతి కేజీబీవీ నర్మెట, రెండవ బహుమతి జడ్పీహెచ్ఎస్ దేవరుప్పుల, తృతీయ బహుమతి కేజీబీవీ బచ్చన్నపేట విద్యార్థులు గెలుపొందారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ ముగింపు కార్యక్రమంలో వాటిని ప్రదర్శించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో సరిత, డీపీవో స్వరూప, డీఆర్‌డీఓ పీడీ వసంత, డీఎంహెచ్ఓ రవీందర్‌గౌడ్, ఎస్బీఎం కోఆర్డినేటర్ కరుణాకర్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు మల్టీపర్పస్ వర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.




## రావికుంట దురాక్రమణపై వివరాలు తేల్చండి

**కలెక్టర్‌ను ఆదేశించిన ప్రభుత్వం**

**ప్రభుత్వ స్పందన పట్ల కుమారస్వామి హర్షం**

**చెన్నారావుపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

రావికుంట భూముల దురాక్రమణపై వస్తున్న ఫిర్యాదులు, ఆరోపణల నేపథ్యంలో వాస్తవ వివరాలు తేల్చాలంటూ ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ రెవిన్యూ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్ సెక్రటరి ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి తెలిపారు. మండలంలోని జల్లి గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్నటువంటి రావికుంట గతంలో సర్వే నెంబర్ 110లో 23 ఎకరాల స్థలం ఉండేదన్నారు. అలాగే బై నెంబర్లతో 16 ఎకరాల 37 గుంటల భూమిని అమీనాబాద్ శివారులో బదలాయించారన్నారు. వాస్తవానికి రావికుంట శిఖం భూములు క్రమేనా అన్యాక్రాంతం అయ్యాయన్నారు. కుంటలో స్థలాన్ని విక్రయించి హద్దులు చేశారని మత్తడిని సైతం ధ్వంసం చేశారన్నారు. దీనిపై గతంలో స్థానిక ముదిరాజ్ కులస్తులు విచారణ చేపట్టి హద్దులు గుర్తించాలంటూ పలుమార్లు స్థానిక మండల, డివిజన్, జిల్లా అధికారులకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయినప్పటికి ఎలాంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. తూతూ మంత్రంగా సర్వే చేశాం తప్పా వాస్తవం తేల్చక హద్దులు గుర్తించలేదన్నారు.

**-సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు....**

కాగా 2005లో వచ్చినటువంటి సమాచార హక్కు చట్టం ద్వారా తాము ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం జరిగిందని కుమారస్వామి పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం రావికుంటపై సమగ్ర విచారణ చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వ రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరి జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారన్నారు. దురాక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవ విషయాలు ఇవ్వాలంటూ ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగిందన్నారు.

**-ప్రభుత్వ స్పందన పట్ల హర్షం.....**

కాగా రావికుంట దురాక్రమణలపై ప్రభుత్వం స్పందంచడం పట్ల సమాచార హక్కు చట్టం బాధ్యుడు కాట కుమారస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ చట్టం సామాన్యుడికి వజ్రాయుదం లాంటిదన్నారు. తాము ఈ చట్టం ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏదేమైనా ప్రభుత్వ ఆదేశాలతో రావికుంట అక్రమణలపై ప్రభుత్వం విచారణ చేపడితే వాస్తవ విషయాలు బహిర్గతం కానున్నాయి.

## షరతులు లేకుండ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

**రైతాంగాన్ని నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.**

**హైడ్రా పేరుతో పేద ప్రజల ఇండ్లను కూలుస్తున్న రేవంత్‌రెడ్డి**

**మాజీ మంత్రి తన్నీరు హరిష్ రావు**

**తొర్రూరు, అక్టోబర్ 04, ప్రభాతవార్త:**

ఎన్నికల ముందు రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి రైతాంగాన్ని నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతులు తగిన గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరిష్‌రావు అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రలో స్థానిక అన్నారం చౌరస్తా రోడ్డులో ఎలాంటి షరతులు లేకుండా సంపూర్ణ రుణమాఫీ కోరుతూ 10 వేల మంది రైతులతో రాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరిష్ రావు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు రెండు గ్యారంటీలు మాత్రమే అమలు చేసిందని అదేవిధంగా రైతులకు ఆగస్టు నెల వరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేస్తానని గొప్పలు చెప్పిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇంతవరకు 30 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు మొదట 49 వేల కోట్లు అని ఆ తర్వాత 31 వేయి కోట్లు అని చెప్పి చివరకు మాఫీ చేసింది రూ.17 వేల కోట్లు మాత్రమేనని తెలిపారు. రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామిని నెరవేర్చలేదని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తు కాలం గడుపుతుండని అగ్రహం వ్యక్తం చేశారు. దసరాలోగా రైతులందరికి రుణమాఫీ చేసి రైతు బంధు ఎకరాకు 7,500 రైతు అకౌంట్‌లో వేయాలని లేకపోతే సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కా ంగ్రెస్ ఇచ్చిన హామీలన్ని నెరవేర్చేదాక బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరుపున హామీలన్ని అమలు అయ్యే వరకు కొట్లాడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోకి వచ్చాక ఏ ఒక్క పథకం కూడా సంపూర్ణగా అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రజల దృష్టి మల్లించేందుకు హైడ్రా పేరుతో గత కొన్నరోజులుగా పేద ప్రజల ఇండ్లను కూల్చుతూ మధ్యతరగతి ప్రజల బ్రతుకులను విధ్వంసం చేస్తూ కోర్టులను చట్టాలను పక్కదోవ పట్టించి ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నాడన్నారు. కేసీఆర్ రైతు పక్షపాతి అని రైతుబంధు, రైతుభీమా అవ్వతాతలకు పెన్షన్ ఇచ్చిన మాట ప్రకారం సమయం ప్రకారం ఇచ్చారని కానీ రేవంత్ రెడ్డి రైతులను మోసగిస్తూ ఇప్పడి వరకు ఏ ప్రభుత్వం కొనసాగలేదని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం కాయమన్నారు. ఇప్పటికైన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి షరతులు లేకుండ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

-దయాకర్ రావు మాట్లాడుతూ, రైతు భరోసా పంటలకు బోనస్ ధర, రుణమాఫీ వంటి విషయాల్లో రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు. తొర్రూరు మండలంలోనే 11 వేల మంది రైతలు అప్పు తెచ్చుకుంటే ఇప్పటి వరకు 5000 వేల మందికి మాత్రమే రుణమాఫీ అయిందని గొప్పలు చెప్పుకుంటున్నా ఎక్కడ రుణమాఫీ చేసినారు అని ప్రశ్నించారు. రైతు ధర్నాకు ప్రతి రైతు స్వచ్ఛందగ వచ్చి ధర్నాలో పాల్గొన్నారని ఇది చూసైన ప్రభుత్వం కళ్ళు తెరిచి రుణమాఫీ వెంటనే చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజల పక్షాణ పోరాడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసుధనచారి, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ జడ్పిటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీ తూర్పాటి అంజయ్య, ఈదూరి అయిలయ్య, గాంధీనాయక్, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, కార ్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.






విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం, ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్, ఖాజీపేట, దామెర, ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364